


https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY




సంపుటి 10 | సంచిక 90 | కర్నూలు | గురువారం 24 ఏప్రిల్ 2025

పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi


# వీరయ్య చౌదరికి సిఎం చంద్రబాబు నివాళి

**అంత్యక్రియల్లో పాల్గొన్న సిఎం, మంత్రులు**

**హంతకులను వదిలేది లేదని హెచ్చరిక**

**కత్తిపోట్లను చూస్తే ఇంత దారుణంగా హత్యచేస్తారా అనిపించింది**

**ఎక్కడున్నా పట్టుకుని శిక్షిస్తామని వెల్లడి**

**చౌదరి కుటుంబానికి అండగా ఉంటామని హామీ**



ఒంగోలు,ఏప్రిల్ 23(శ్రీచక్ర) : దారుణ హత్యకు గురైన తెదేపా నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి.. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఒంగోలులో తెదేపా నేత వీరయ్య చౌదరి మంగళవారం హత్యకు గురైన విషయం తెలిసిందే. దీంతో నాగులుప్పలపాడు మండలంలోని అమ్మనబ్రోలుకు చేరుకున్న సీఎం చంద్రబాబు.. వీరయ్య చౌదరి అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. సీఎం వెంట మంత్రులు అనిత, ఆనం, డోలా, ఎంపీ మాగుంట, పలువురు ఎమ్మెల్యేలు ఉన్నారు. ఒంగోలులో టీడీపీ నేత హత్య తీవ్ర కలకలం రేపింది. టీడీపీ నేత, మాజీ ఎంపీపీ వీరయ్య చౌదరి దారుణహత్యకు గురయ్యారు. మంగళవారం రాత్రి 7.30 గంటల సమయంలో ఒంగోలు బైపాస్ రోడ్డులో తన కార్యాలయంలో ఉన్న వీరయ్యని దుండగులు కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపారు. కత్తుల దాడిలో వీరయ్య అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. వీరయ్య చౌదరి హత్య జీర్ణించుకోలేకపోతున్నానని బాబు అన్నారు. నిన్న నేను ఢిల్లీలో ఉన్నప్పుడు ఈ వార్త తెలిసింది.. హత్య పైన నిన్నటి నుంచి అన్ని విధాల అన్వేషిస్తున్నాం.. 12 టీములతో దర్యాప్తు చేస్తున్నాం.. కరుడు కట్టిన నేరస్తులతో హత్య చేయించారు.. 53 చోట్ల కత్తిపోట్లు–ఉన్నాయి. ఇలాంటివి చూసినప్పుడు రాష్ట్రంలో ఇలాంటి వ్యక్తులు కూడా ఉన్నారా అని పిస్తుంది.. వీరయ్య చౌదరి మంచి నాయకుడు, సమర్థమైన వ్యక్తి అన్నారు. యువగళం సమయంలో 100 రోజులు నారా లోకేష్ తో తిరిగారు.. అమరావతి రైతుల పాదయాత్ర సమయంలో రైతులకు అండగా నిలబడ్డాడు.. ఎన్నికల సమయంలో చీరాల, సంతనూతలపాడు నియోజక వర్గాల్లో వీరయ్య చౌదరి పని చేశారు.. టిడిపి ప్రభుత్వ హయాంలో ఇలాంటి ఘోరాలు జరగడం జీర్ణించుకోలేక పోతున్నా.. సీసీటీవీ కెమెరాల నుంచి క్లూస్ కూడా తీసుకుంటున్నాం.. ఎవరికైనా హత్యపై సమాచారం ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 9121104784 కి సమాచారం ఇవ్వండి.. హత్యా రాజకీయాలు చేసే వాళ్ళు కూడా చివరకు కాలగర్భంలో కలిసిపోతారని హెచ్చరించారు. నేరగాళ్లను పట్టుకుని తీరుతాం, కఠిన శిక్ష విధిస్తాం.. మా కుటుంబ సభ్యుల లాగా వీరయ్య కుటుంబాన్ని చేసుకుంటాం.. నేర రాజకీయాలు చేసేవాళ్లను తుదముట్టించే వరకు పోరాటం చేస్తాం.. రాష్ట్రం నేరస్థుల అడ్డాగా మారకూడదు.. హత్యలు చేయడం దుర్మార్గమైన పని.. హత్య కేసును ఛేదించే వరకు పోలీస్ వ్యవస్థ నిద్రపోదు.. రాజకీయ కోణం, వ్యాపారం, ఆయన ఎదుగుదల జీర్ణించుకోలేక పోవడం లాంటి అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నాం.. నేరస్తులు భూమి మీద ఎక్కడ దాక్కున్నా వదిలిపెట్టమని సిఎం వార్నింగ్ ఇచ్చారు. టీడీపీ ముఖ్యనేత, ఎన్‌జీపాడు మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు ముప్పవరపు వీరయ్యచౌదరి హత్యకు గురయ్యారు. వంటిపై మొత్తం 38 కత్తిపోట్లు ఉండటాన్ని బట్టి చూస్తే ఆయన్ను ఎంత కర్కశంగా పొడిచారో అర్థమవుతోంది. ఈ ఘటనతో నగర ప్రజలు ఉలిక్కిపడ్డారు. యావత్తు పార్టీశ్రేణుల్లో ఆందోళన నెలకొంది. నగరంలోని పాత బైపాస్ రోడ్డులోని వీరయ్య కార్యాలయంలోకి ప్రవేశించిన నలుగురు యువకులు కత్తులతో విచక్షణారహితంగా పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందారు. రాత్రి 7.30 ప్రాంతంలో ఈ హత్య జరిగింది. నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన వీరయ్య చౌదరి దాదాపు మూడు దశాబ్దాలకుపైగా ఒంగోలు నగరంతోపాటు ఉమ్మడి జిల్లాలోని రాజకీయ, వ్యాపార వర్గాల వారందరికీ సుపరిచితుడు. జడ్పీ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు దగ్గర బంధువుగా తొలుత ప్రజలకు పరిచయమైన వీరయ్యచౌదరి క్రమంగా రాజకీయ వ్యాపార వర్గాల్లో ఎదుగుతూ వస్తూ ఉమ్మడి జిల్లాలో గుర్తింపు పొందిన నాయకుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ టీడీపీ ముఖ్యనేతగా బాపట్ల పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధిగా కొనసాగుతున్నారు. గతంలో 2014–19 మధ్య నాగులుప్పలపాడు ఎంపీపీగా పనిచేసిన వీరయ్యచౌదరి గత పదేళ్లుగా రాజకీయాల్లో మరింత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. ఊహించని రీతిలో జరిగిన హత్యతో ఒంగోలు ప్రజానీకం ఉలిక్కిపడ్డారు.

# మళ్లీ సర్జికల్ స్ట్రైక్ తప్పదా..



న్యూఢిల్లీ, ఏప్రిల్ 23(శ్రీచక్ర) : పహల్గాంపై ఉగ్ర మూకల దాడి నేపథ్యంలో భారత్ ప్రతీకార చర్యలు దిగుతుందనే సందేహం పొరుగు దేశమైన పాక్‌లో వ్యక్తమవుతోంది. అందులోభాగంగా పీవోకేలోని ఉగ్రవాద శిబిరాలను పాకిస్థాన్ ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. తాజా దాడితో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు అయింది. ఈ దాడిలో 28 మంది మరణించడంతో.. భారతదేశం నుంచి తీవ్ర ప్రతిస్పందన వస్తుందనే భయాందోళనలు పాకిస్తాన్‌లో నెలకొన్నాయనే వాదన వినిపిస్తోంది. అందులోభాగంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్ (ఖూఐ)లోని ఉగ్రవాద శిక్షణ శిబిరాలను వెంటనే ఖాళీ చేయాలని పాక్ ఆదేశించినట్లు పలు నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి)చుట్టూ హై అలర్ట్ జారీ చేయడంతోపాటు పాకిస్తాన్ సైనిక, నిఘా సంస్థల సీనియర్ అధికారులు నిరంతర సమావేశాలు నిర్వహిస్తున్నారని సమాచారం.మరోవైపు పహల్గామ్ దాడి నేపథ్యంలో భారత్‌లో ఆగ్రహావేశాలను వ్యక్తమవుతోన్నాయి. ఈ సంఘటనపై టీమిండియా ప్రధాన కోచ్, బీజేపీ మాజీ ఎంపీ గౌతమ్ గంభీర్.. తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాల కోసం ప్రార్థిస్తున్నాను. బాధ్యులు దీనికి మూల్యం చెల్లించుకుంటారు. భారతదేశం దాడి చేస్తుందంటూ ఆయన తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. గౌతమ్ గంభీర్ చేసిన ఈ ప్రకటన భారతదేశ వైఖరిని ప్రతిబింబిస్తుంది. ఇది పాకిస్తాన్‌లో సర్జికల్ స్ట్రైక్ భయాన్ని సృష్టించింది.జమ్మూ కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మాట్లాడుతూ.. పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన దాడి పిరికిపంద చర్యగా ఆయన అభివర్ణించారు. ఈ ఉగ్రవాద దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. అత్యంత దారుణమైన ఈ దాడి వెనుక ఉన్న వారిని వదిలిపెట్టబోమని ప్రజలకు తాను హామీ ఇస్తున్నాని స్పష్టం చేశారు. డీజీపీతోపాటు భద్రతా అధికారులతో ఈ అంశంపై మాట్లాడానన్నారు. ఆర్మీ, జమ్మూ కాశ్మీర్ పోలీసు బృందాలు ఆ ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తున్నాయని వివరించారు.తన మరో ఎక్స్ ఖాతా ద్వారా లెఫ్టినెంట్ జనరల్ఎల్జీ సిన్హా మాట్లాడుతూ.. ఉగ్రవాదులను తటస్థీకరించడానికి ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ ప్రారంభించామన్నారు. యావత్ దేశమంతా కోపంగా ఉందని చెప్పారు. తమ దళాలు రక్తం కారుస్తున్నాయని చెప్పారు. పహల్గామ్ దాడికి పాల్పడిన వారు.. భారీ మూల్యం చెల్లించుకుంటారని తాను దేశానికి హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు.ఎల్‌ఓసీ సమీపంలో ఉన్న అన్ని ఉగ్రవాద శిక్షణా కేంద్రాలను ఖాళీ చేయాలని పాకిస్తాన్ ఆర్మీ సీనియర్ అధికారులు వెంటనే సూచనలు ఇచ్చారని సమాచారం. గత రాత్రి ఆలస్యంగా.. ఉగ్రవాదులను సమీపంలోని గ్రామాలకు తరలించమని ఆదేశాలు జారీ అయ్యాయని తెలుస్తోంది. భారత్ ప్రతీకారం తీర్చుకునే అవకాశం ఉన్నందున.. అంటే సర్జికల్ స్ట్రైక్ లేదా వైమానిక దాడి వంటి చర్యలు తీసుకుంటారనే భయంతో పాక్ ఈ చర్యలకు పునుకొంది. ఉగ్రవాద దాడులపై ప్రతిస్పందించడంలో భారతదేశం ఆలస్యం చేయదని గత చరిత్ర చూస్తే ఇట్టే అర్థమవుతోందనే అభిప్రాయం పాక్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.గతంలో కూడా ఇలాంటి సంఘటనలు జరిగిన తర్వాత పాకిస్తాన్‌కు భారతదేశం తగిన విధంగా సమాధానమిచ్చింది. ఉదాహరణకు 2016లో ఉరి దాడి.. 2019లో పుల్వామా దాడి తర్వాత, భారతదేశం పీఓకేలోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని సర్జికల్‌తోపాటు వైమానిక దాడులు నిర్వహించింది. ఈ చర్యలు ఉగ్రవాద సంస్థలకు భారీ నష్టాన్ని కలిగించడమే కాకుండా, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ తన కఠిన వైఖరి తీసుకుంటుందనే సందేశాన్ని పాకిస్తాన్‌కు స్పష్టంగా పంపాయి.ప్రస్తుత పరిస్థితిలో, పహల్గామ్ దాడి తర్వాత భారతదేశం భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేసింది.

# ఉగ్రమూకలు సైనికి దుస్తుల్లో వచ్చి కాల్పులు

**సైన్యాన్ని చూసి వణికిపోయిన బాధితులు**

**పోల్చుకోలేక వదిలిపెట్టమని ప్రాధేయపడిన ఇల్లాలు**


**బాధితులకు అండగా ఉంటామన్న హోంమంత్రి**



శ్రీనగర్,ఏప్రిల్23(శ్రీచక్ర) జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం సమీప బైసరన్ లోయలో సైనికుల దుస్తుల్లో వచ్చిన అయిదుగురు ముష్కరులు మహిళలు, చిన్నారులను వదిలిపెట్టి పురుషులే లక్ష్యంగా దాడులు చేయడంతో 28 మంది పర్యటకులు ప్రాణాలు కోల్పోయారు. ఈ క్రూరమైన దాడిలో బయటపడిన బాధితులు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. ఉగ్రదాడి సమాచారం అందుకున్న సైనికులు ఘటనా స్థలానికి వెళ్లి.. వారిని రక్షించడానికి ప్రయత్నిస్తుండగా అక్కడ ఉన్న పర్యటకులు.. వారు కూడా ఉగ్రవాదులే అనుకొని భయంతో వణికి పోయారు. సైనికుల దుస్తుల్లో రావడం వల్ల పర్యాటకులు ముందుగా ప్రమాదాన్ని గుర్తించలేదు. అందుకే సాయం చేయడానికి వచ్చిన అసలు భారత సైపనికులను చూసి కూడా వణికిపోయారు. ఉగ్రవాదులు మళ్లీ ఆర్మీ దుస్తుల్లో తమపై దాడి చేయడానికి వచ్చారేమో అనుకొని సైనికులను చూసిన ఓ మహిళ తన చిన్నారిని ఏమీ చేయొద్దని బోరున విలపిస్తూ.. చేతులు జోడించి వారిని వేడుకుంది. ఇతర పర్యటకులు కూడా భయంతో తమ పిల్లలను దాచడానికి ప్రయత్నించారు. ఓ సైనికుడు వారికి ధైర్యం చెప్తూ.. తాము భారత ఆర్మీ నుంచి.. మిమ్మల్ని రక్షించడానికే ఇక్కడికి వచ్చామని భరోసా ఇచ్చారు. దీనికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఉగ్రవాద దాడిలో తన భర్త మరణాన్ని చూసి షాక్‌కు గురైన ఆ మహిళ అందులో నుంచి బయటకు రాలేకపోతున్నారని.. ఆ బాధలో రోదిస్తూనే ఉన్నారని భద్రతా బలగాలు పేర్కొన్నాయి.

## ఎక్కడ దాక్కున్నా విడిచిపెట్టం.. దిమ్మతిరిగేలా జవాబు ఇస్తాం: రాజ్ నాథ్ సింగ్

న్యూఢిల్లీ:(శ్రీచక్ర) జమ్ముకాశ్మీర్ లో ఉగ్రదాడులపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ దాడులకు పాల్పడిన



వారిని ఎక్కడ దాక్కున్నా విడిచిపెట్ట బోమని దిమ్మతిరిగేలా జవాబిస్తామని హెచ్చరించారు. ఈ దాడి నేపథ్యంలో ఆర్మీ ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉగ్రవాదులను వదిలపెట్టే ప్రసక్తే లేదన్నారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా.. వారి వెనుక ఎవరు ఉన్నా.. విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. ప్రపంచం ఆశ్చర్యపోయే రీతిలో బుద్ధి చెబుతామన్నారు. పహల్గామ్ దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని.. భారత్‌ను ఎవరూ భయపెట్టలేరని రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు.

## ఏపీ టెన్త్ పరీక్షల ఫలితాలు విడుదల



(శ్రీచక్ర) విద్యార్థులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫలితాలు బుధవారం ఉదయం 10 గంటలకు విడుదల అయ్యాయి. ఐటీ, విద్యశాఖల మంత్రి నారా లోకేష్ ఫలితాలను సోషల్ మీడియా ఎక్స్ వేదికగా విడుదల చేశారు. ఈ ఏడాది 6,14,459 మంది విద్యార్థులు పరీక్ష రాయగా.. 4,98,585 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని మంత్రి వెల్లడించారు. 81.14 శాతం ఉత్తీర్ణత సాధించారని, పార్వతీపురం మన్యం జిల్లా 93.90 శాతం ఉత్తీర్ణత రేటుతో అగ్రస్థానంలో ఉండటం సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో 1,680 పాఠశాలలు 100 శాతం ఫలితాలను సాధించాయన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ తన హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ పరీక్షల్లో ఫెయిల్ అయినవారు నిరుత్సాహపడవద్దని సూచించారు. జీవితం రెండవ అవకాశాన్ని అందిస్తుందని అన్నారు. సప్లిమెంటరీ పరీక్షలు మే 19వ తేదీ నుండి 28 వరకు జరుగుతాయన్నారు. ఇది విజయం సాధించడానికి మరొక అవకాశాన్ని అందిస్తుందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఈ ఫలితాలను యాప్‌లోనూ విద్యార్థులు ఫలితాలు చూసుకోవచ్చు. అలాగే వాట్సప్ నంబర్ 9552300009కు హాయ్ అని మెసేజ్ చేసి, విద్యా సేవల ఆప్షన్ ద్వారా ఫలితాలను పీడీఎఫ్ కాపీ రూపంలో పొందవచ్చు. ఓపెన్ స్కూల్ టెన్త్, ఇంటర్మీడియట్ ఫలితాలు కూడా టెన్త్ ఫలితాలతో పాటే విడుదల చేశారు.విద్యార్థులు తమ మొబైల్ ఫోన్‌లోని వాట్సాప్‌లో 9552300009 నంబర్‌కు 'ఊతి' అని మెసేజ్ చేయాలి. వెంటనే సేవను ఎంచుకోండి అనే ఆప్షన్ వస్తుంది. అందులో విద్యా సేవలను ఎంచుకోవాలి.

## ఉగ్రదాడి మృతులకు సీఎం చంద్రబాబు సంతాపం



అమరావతి(శ్రీచక్ర) : జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో నిన్న జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన ఏపీ తెలుగు సంఘం సభ్యులు జేఎస్ చంద్రమౌళి, మధుసూదన్‌లకి సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు. ఈ తీవ్ర దుఃఖ సమయంలో తమ ఆలోచనలు, ప్రార్థనలు వారి కుటుంబాలకు అండగా ఉన్నాయని, ఈ అపారమైన నష్టాన్ని తట్టుకునే శక్తిని వారు పొందాలని తాను ప్రార్థిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. ఉగ్రవాద చర్యలు సమాజానికి మచ్చ అని సీఎం చంద్రబాబు చెప్పారు.ఉగ్రవాదం, హింస వారు ప్రోత్సహించాలని లక్ష్యంగా పెట్టుకోవడం వల్ల ఏదీ సాధించలేరని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంఘీభావంగా నిలుస్తోందని తెలిపారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వం మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు తీవ్రవాదంపై ధృఢమైన, నిర్ణయాత్మక చర్యతో ప్రతిస్పందించడానికి తమ నిబద్ధతతో ఉన్నారని చెప్పారు. ఈ హేయమైన చర్యకు బాధ్యులైన వారిపై కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు అన్నారు.అమరావతి నుంచి హెలికాప్టర్‌లో ఇవాళ ఒంగోలుకు సీఎం చంద్రబాబు వెళ్లనున్నారు. టీడీపీ నేత వీరయ్య చౌదరి భౌతికకాయానికి సీఎం చంద్రబాబు నివాళులు అర్పించనున్నారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నేరుగా గన్నవరానికి సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు. ఆ తర్వాత గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో సీఎం చంద్రబాబు విశాఖపట్నం వెళ్లనున్నారు. ఈరోజు రాత్రి 10 గంటలకు చంద్రమౌళి మృతదేహం విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనుంది. ఈరోజు రాత్రికి విశాఖపట్నంలోనే సీఎం చంద్రబాబు ఉండనున్నారు

# సంపాదకీయం

## సైనిక దుస్తుల్లో వచ్చి మారణహోమం

జమ్మూ కాశ్మీర్‌లోని మినీ స్విట్జర్లాండ్‌గా భావించే పహల్గామ్‌లోని బైసరన్ లోయ అందాలను.. అక్కడి ప్రకృతిని చూసి ఆనందించాలని వచ్చిన పర్యాటకుల ఆశలు గల్లంతయ్యాయి. పక్కా ప్లాన్ వేసుకుని ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు.. 27 మందిని పొట్టనపెట్టుకున్నారు. మరో 20 మంది ప్రాణాల కోసం చావు బతుకుల మధ్య ఆస్పత్రుల్లో పోరాటం చేస్తున్నారు. కాశ్మీర్ అందాలను ఆస్వాదించాలని వచ్చిన ఆ టూరిస్ట్‌లు.. అచేతన స్థితిలో పడిపోయారు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఉగ్రదాడికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు.. మీడియా, సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. అందులో ఒక ఫోటో ఇప్పుడు అందరి హృదయాలను కదిలిస్తోంది. ఓ వ్యక్తి మరణించగా.. అతడి పక్కనే భార్య ఏడుస్తున్న ఫోటో.. ఇప్పుడు అందరి కంట కన్నీరును పెట్టిస్తోంది.కొత్తగా పెళ్లి చేసుకుని.. హనీమూన్ కోసం జంటగా వచ్చిన ఆ ఇద్దరిలో ఇప్పుడు ఒక్కరే మిగిలారు. ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో భర్త ప్రాణాలు కోల్పోగా.. ఆ మృతదేహం పక్కనే భార్య రోదిస్తున్న ఫోటో ఇప్పుడు వైరల్ కావడంతో అది అందరినీ కలచి వేస్తోంది. ఎంతో ఆనందంగా జరిగిన ట్రిప్.. ముగిసే సమయంలోనే ఉగ్రవాదుల దాడి కారణంగా ఒక్కసారిగా తారుమారైంది. హనీమూన్‌కి వచ్చిన తమపై దాడి చేశారని.. తన భర్తను దగ్గర నుంచి కాల్చి చంపినట్లు మహిళ వణుకుతున్న గొంతుతో చెప్పింది. తాను అక్కడే కూర్చుని భేల్ పూరి తింటున్న సమయంలో తన భర్త పక్కనే ఉన్నాడని.. అంతలోనే ఓ వ్యక్తి వచ్చి తన భర్తను నువ్వు ముస్లింవా అని అడిగినట్లు చెప్పింది. అందుకు తాను ముస్లిం కాదని తన భర్త చెప్పడంతో కాల్చి చంపినట్లు ఆమె కన్నీరు మున్నీరు అయింది. భర్త శవం పక్కన కూర్చుని ఉన్న ఆ యువతి ఫోటో ఇప్పుడు అందరితో కన్నీరు పెట్టిస్తోంది.అప్పటివరకు సంతోషంగా కాశ్మీర్ అందాలను, హిమాలయాలను, పచ్చటి చెట్లు, గడ్డి భూములను చూసి ప్రపంచాన్ని మైమరిపోయిన టూరిస్టులు.. క్షణాల్లోనే ప్రాణాలు విడిచారు. ఈ దాడికి లష్కరే తోయిబా ప్రాక్సీ సంస్థ అయిన "ది రెసిస్టెన్స్ ఫ్రంట్" ఉగ్ర సంస్థ బాధ్యత ప్రకటించింది. ఇక ఈ ఉగ్రదాడి తర్వాత ఆ ప్రాంతం మొత్తం భీతావహ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం అక్కడి దాడికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. తమను, తమ వారిని కాపాడాలి అంటూ కన్నీటితో అందరినీ వేడుకుంటున్న వీడియోలు కలిచివేస్తున్నాయి. "ప్లీజ్ నా భర్తను రక్షించండి" అంటూ ఓ మహిళ ఏడుస్తూ బతిమిలాడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.ఇక సైనిక దుస్తుల్లో వచ్చిన ఏడుగురు ఉగ్రవాదులు.. ఈ మారణహోమానికి తెరలేపినట్లు ప్రాణాలతో బయటపడిన ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. కనిపించిన వారిని కనిపించినట్లే పాయింట్ బ్లాంక్‌లో తుపాకీ పెట్టి కాల్చినట్లు పేర్కొన్నారు. అది ఒక భయానక సంఘటనగా వారు అభివర్ణిస్తున్నారు. మినీ స్విట్జర్లాండ్‌గా పిలుచుకునే అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్‌గామ్‌లోని బైసరన్ ప్రాంతం.. ప్రకృతి రమణీయతకు పెట్టింది పేరు. దీంతో దేశవిదేశాలకు చెందిన పర్యాటకులు బైసరన్ లోయ ప్రాంతాన్ని చూసేందుకు వస్తారు. అయితే అలాంటి టూరిస్ట్‌లను లక్ష్యంగా చేసుకుని..ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు దాడి చేశారు. ఇక ఈ ఉగ్రదాడికి పాల్పడింది తామే అంటూ టీఆర్ఎఫ్ ప్రకటించింది.దాదాపు 40 మంది పర్యాటకులను చుట్టుముట్టి.. అత్యంత సమీపం నుంచి కాల్పులు జరపడంతో వారు అక్కడికక్కడే రక్తపు మడుగులో పడి ప్రాణాలు విడిచారు. మతం ఏంటని.. పేరు ఏంటని అడిగి మరీ కాల్పులు జరిపినట్లు పర్యాటకులు చెబుతున్నారు. ఐడీ కార్డులు ఇవ్వాలని వారిని బెదిరించినట్లు చెప్పారు. గాయపడిన క్షతగాత్రులు మహారాష్ట్ర, గుజరాత్, యూపీకి చెందిన వారుగా గుర్తించారు. పలువురు విదేశీ పర్యాటకులు కూడా మృతుల్లో ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. మరికొందరు బుల్లెట్ గాయాలతో ప్రాణాలు దక్కించుకునేందుకు ఆర్తనాదాలు చేశారు. ఇక బైసరన్ ప్రాంతంలో తుపాకీ కాల్పుల శబ్దాన్ని విన్న సైన్యం.. హుటాహుటిన అక్కడికి చేరుకుంది. హెలికాప్టర్ సాయంతో గాయపడిన వారిని ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ బైసరన్ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉండటంతో బాధితులను వేగంగా తరలించడం సైన్యానికి కష్టతరం అయింది.మరోవైపు.. త్వరలోనే మంచు కొండల్లో పవిత్రమైన అమర్‌నాథ్ యాత్ర ప్రారంభం కానున్న వేళ.. ఈ భారీ ఉగ్రదాడి జరగడం తీవ్ర సంచలనంగా మారింది. ఉగ్రవాద దాడి కోసం రాఉచి ఉగ్రవాదులకు బైక్‌లను అందించి ఉండవచ్చని భద్రతా సంస్థలు అనుమానిస్తున్నాయి. సంఘటనా స్థలానికి సమీపంలో లభించిన అనుమానాస్పద బైక్ ఎవరిదో తెలుసుకోవడానికి దర్యాప్తు జరుగుతోంది. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి దేశాన్నే కాదు.. యావత్ ప్రపంచాన్నిగ్భ్రాంతికి గురిచేసింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దేశాలు ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉగ్రవాదంపై పోరాటంలో భారత్‌కి తమ మద్దతును తెలియజేస్తున్నాయి. పహల్గామ్‌లో దాడి జరిగిన ప్రదేశం దగ్గర నంబర్ ప్లేట్ లేని విషయం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. 38 రోజుల పాటు కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3వ తేదీన ప్రారంభం కానుంది.

## పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన కోట విద్యార్థులు మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన శ్రీ చైతన్య విద్యార్థిని కే.కుసుమ 590/600..,



-కోట : కోట మండలంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో పది పరీక్షలు రాసిన విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాలు సాధించారని కోట మండల విద్యా శాఖ అధికారి దారా.మస్తానయ్య తెలిపారు. ఈ సందర్భంగా కోట మండలంలో 12 ప్రభుత్వ పాఠశాలలు,6 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయన్నారు.ఈ నేపథ్యంలో బుధవారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షల్లో పాఠశాలల వారీగా పరిశీలిస్తే చిట్టేడు జడ్పీహెచ్ఎస్ లో సిహెచ్.వందన ఫస్ట్ ర్యాంక్ 578, జాహ్నవి సెకండ్ ర్యాంక్ 574,చిట్టేడు ఎస్టి గురుకుల పాఠశాలలో సిహెచ్. మురళీకృష్ణ ఫస్ట్ ర్యాంక్ 539,కే.జాన్ సెకండ్ ర్యాంక్ 533,కొత్తపట్నం జడ్పీహెచ్ఎస్ లో డి.చరణ్ ఫస్ట్ ర్యాంక్ 550,డి.నందిని సెకండ్ ర్యాంక్ 545,పెద్ద గోవింద పల్లి జడ్పీహెచ్ఎస్ లో ఎస్.కె. రేష్మ ఫస్ట్ ర్యాంక్ 486,టి.శ్రావ్య సెకండ్ ర్యాంక్ 469,కోట జడ్పీహెచ్ఎస్ లో డి. శ్రీహరి ఫస్ట్ ర్యాంక్ 515,కే.సాయిరాం సెకండ్ ర్యాంక్ 495,కోట జడ్పీ గర్ల్స్ హై స్కూల్ లో ఎస్.అమృత వర్షిని ఫస్ట్ ర్యాంక్ 533,ఎమ్.శ్రీ నిఖిత సెకండ్ ర్యాంక్ 526,కొక్కుపాడు జడ్.పి.హెచ్.ఎస్ లో ఎస్.పుష్పలత ఫస్ట్ ర్యాంక్ 521,ఏ.కోమలి సెకండ్ ర్యాంక్ 512,కోట బీసీ గురుకుల పాఠశాల లో డి. వెంకట్ సూర్య గుణధీర్ ఫస్ట్ ర్యాంక్ 582, ఎస్.జస్వంత్ సెకండ్ ర్యాంక్ 571,కోట ఎస్సీ గురుకుల పాఠశాలలో పి.రవి తేజ ఫస్ట్ ర్యాంక్ 536,డి.విష్ణు సెకండ్ ర్యాంక్ 526,కోట ఎస్టి గర్ల్స్ గురుకుల పాఠశాల లో డి.స్రవంతి ఫస్ట్ ర్యాంక్ 501,ఎమ్. పోలమ్మ సెకండ్ ర్యాంక్ 465,గూడలి జడ్పీహెచ్ఎస్ లో ఐ.శ్రీ చరణి ఫస్ట్ ర్యాంక్ 505,పి.వెంకటేశ్వర్లు సెకండ్ ర్యాంక్ 484,వంజివాక జెడ్ పి హెచ్ ఎస్ లో కె. విలియం ఫస్ట్ ర్యాంక్ 516,బి.చంద్రశేఖర్ సెకండ్ ర్యాంక్ 431మార్కులు చొప్పున ప్రభుత్వ పాఠశాలలో మార్కులు సాధించారన్నారు.అదేవిధంగా ప్రైవేటు పాఠశాలలను పరిశీలిస్తే శ్రీ ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో పి.సాత్విక్ ఫస్ట్ ర్యాంక్ 588,కే.గోపీనాథ్,కే.అక్షిత లు సెకండ్ ర్యాంక్ 584,శ్రీ విద్యా వికాస్ లో ఎస్ డి.సత్య ఫస్ట్ ర్యాంక్ 584,కే.వర్షిత, జి.హరి కిరణ్ లు 575,శ్రీనివాస స్కూల్ లో ఎస్ కె.సుహేల్ బాబా ఫస్ట్ ర్యాంక్ 556,కే.సాత్విక సెకండ్ ర్యాంక్ 538, బాలభారతి స్కూల్లో కె.లాస్య ప్రియ,ఎమ్. సాయి ప్రియ ఫస్ట్ ర్యాంక్ 579,డి.ఆశ్రిత సెకండ్ ర్యాంక్ 577,శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో కే.కుసుమఫస్ట్ ర్యాంక్590,ఐ.సంజనసెకండ్ర్యాంక్ 588 మార్కులు చొప్పున ఉత్తమ ఫలితాలు సాధించారని మండల విద్యాశాఖ అధికారి ధారా.మస్తానయ్య తెలిపారు.అదేవిధంగా కోట మండల స్థాయిలో శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ కి చెందిన కే.కుసుమ అనే విద్యార్థిని 590 అత్యధిక మార్కులు సాధించడం జరిగింది.

## జిల్లా స్థాయి ఉషూ కరాటే పోటీలు ప్రారంభం





కర్నూలు స్పోర్ట్స్, ఏప్రిల్ 23 (శ్రీ చక్ర ) : కుల మతాలకతీతంగా అందర్నీ ఏకం చేసే శక్తి కేవలం ఒక క్రీడా రంగానికి మాత్రమే ఉందని సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకర్ శర్మ అన్నారు. నగరంలోని స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి ఉషూ కరాటే పోటీలను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలు చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు చిన్నతనం నుంచి వారిని క్రీడల్లో ప్రోత్సహించాలన్నారు. క్రీడల్లో పాల్గొనడం వల్ల వారిలో యోగా, శ్వాస, వ్యాయామం, ధ్యానం, ఆత్మస్థైర్యం తదితర అంశాలు మిళితమై వారు ఆరోగ్యం మరింత మెరుగుపడేందుకు ఉపయోగపడతాయని చెప్పారు. మనదేశంలో భిన్న మతాలు, జాతులు ఉన్నప్పటికీ ఎంతో వైవిధ్యం అన్ని దేశాల కంటే మన దేశంలోనే ఎక్కువగా కనబడుతుందని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వం కనిపించే ఏకైక దేశం మన దేశం మాత్రమేనని ఆయన వివరించారు. క్రీడల్లో ఎవరు ఏ స్థాయిలో ప్రతిభ కనబరిచినా వారిని భారతీయుడు అని మాత్రమే సంబోధిస్తారని, ఇది మన దేశానికి మాత్రమే ప్రత్యేకమని చెప్పారు. ప్రస్తుతం ఎండల వేడి అధికంగా ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎండ వేడిమికి గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్రీడలు సాధన చేసే చిన్నారులు కూడా సాధ్యమైనంత వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో క్రీడలను సాధనం చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉషు సంఘం కార్యదర్శి టి. శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


## ప్రసూతి మరణాలు జరగకూడదు:జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా






కర్నూలు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర): ప్రసూతి మరణాలు సంభవించకుండా తల్లులకు సరైన సమయంలో వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ప్రసూతి మరణాలకు సంబంధించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్టోబర్ 22 నుండి ఫిబ్రవరి 13 వరకు సంభవించిన 6 మాతృమరణాలకు సంబంధించి నివేదికలను పరిశీలిస్తూ మాతృ మరణాలు ఎలా జరిగాయి, వాటి కారణాలు ఏంటి అని కలెక్టర్ సంబంధిత వైద్యాధికారులను, ఏఎన్ఎమ్ లను ఆరా తీశారు.. రికార్డులను పరిశీలించి , బిపి, హీమోగ్లోబిన్, బరువు తదితర అంశాలతో పాటు గర్భవతులుగా రిజిస్టర్ అయినప్పటి నుండి అంగన్వాడి వర్కర్లు, ఏఎన్ఎమ్ లు, మెడికల్ ఆఫీసర్ లు ఏ విధమైన పోషకాహారం, చికిత్స అందించారు అని క్షుణ్ణంగా పరిశీలించారు..కమిటీ సభ్యుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. మాతృ మరణాలకి సంబంధించి క్లిష్టమైన కేసులు ఏవైనా ఉంటే కమిటీ మెంబర్లు ఖచ్చితంగా సంబంధిత హాస్పిటల్ ని తనిఖీ చేసి వైద్య సిబ్బందితో మాట్లాడి, నివేదిక అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు..నివేదికను బట్టి తగిన చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని సూచించారు..కొన్ని కేసులకు సంబంధించి బాధిత కుటుంబ సభ్యులు హాజరు కాకపోవడంతో కుటుంబ సభ్యులను సమావేశానికి పిలిచినట్లు అక్నాలెడ్జ్మెంట్ కూడా తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. మాతృ మరణాల నివారణకు వీలుగా ఇంతవరకు జరిగిన మరణాల కేస్ లను అధ్యయనం చేసి, ఏమి జరిగింది, ఎలాంటి చర్యలు తీసుకున్నారు, ఎలాంటి చర్యలు తీసుకుని ఉండాల్సి ఉంది వంటి అన్ని అంశాలతో నివేదికను తయారుచేసి అన్ని హాస్పిటల్ లకు అందచేస్తే, ఉపయోగం ఉంటుందని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు 8,9 నెలల్లో ప్రతి వారం పరీక్షలు నిర్వహించి, వారు ఆరోగ్యంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గర్భిణీ స్త్రీలకు హై బిపి ఉన్నట్లయితే, వారి కుటుంబ సభ్యులను ఒప్పించి హాస్పిటల్ లో చేర్పించాల్సిన బాధ్యత మెడికల్ ఆఫీసర్ల మీద ఉందన్నారు. గర్భిణీ స్త్రీలకు ప్రసవానికి ముందు, ప్రసవం తర్వాత చికిత్స అందించడంలో వైద్యులు నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ ఆదేశించారు..నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. సమావేశంలో డీఎంహెచ్వో డా.శాంతి కళ, కమిటీ సభ్యులు, వైద్యాధికారులు, సిడిపిఓ లు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ముమ్మరంగా పోలికలు వాహనాల తనిఖీలు






కర్నూలు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర): జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీ లు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తల సూచనలు చేశారు. అదేవిధంగా గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. గొడవలకు దూరంగా ఉండాలని, పేకాట , సైబర్ మోసాలు, మహిళలపై నేరాలు, బాల్యవివాహాలు, సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత పై అవగాహన చేశారు. గంజాయి , మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాల గురించి ప్రజలకు వివరించారు. అదేవిధంగా ఎవరైనా పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు సూచించారు.

## శ్రీ చైతన్య స్కూల్ పదవ తరగతి ఫలితాలలో ప్రభంజనం

### అభినందనలు తెలిపిన శ్రీ చైతన్య స్కూల్ ఏ జి ఎమ్ శ్రీకాంత్,గూడూరు ఆర్ ఐ శ్రీనివాసులు

కోట ఏప్రిల్ 23 (శ్రీ చక్ర ): పదవ తరగతి పరీక్షల్లో కోట లోని శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రభంజనం సృష్టించారు.కోట,వాకాడు, చిట్టమూరు మండలాలలో మొదటి స్థానం కొసనా.కుసుమ -590/600, ఇన్నమాల.సంజన -588/600 ద్వితీయ స్థానం సాధించారు.చిట్టేటి.శ్రావణి 586/600,ఈగ.హాస్యవర్షిణి -584/600,గోనుపల్లి.లక్ష్మి కీర్తన,అర్పిత నిస్సి -581/600 మరియు 500 కు పైన మార్కులు సాధించిన విద్యార్థులు 43/60 మంది.విద్యార్థి సగటున 538 మార్కులు సాధించారు. విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయ బృందం ఈ ఘనవిజయంతో విద్యార్థులను ప్రశంసిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.అనంతరం శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ చిరంజీవి,డీన్ శివయ్య లు మాట్లాడుతూ శ్రీ చైతన్య స్కూల్ ఏ జి ఎమ్ శ్రీకాంత్,గూడూరు ఆర్ ఐ కే. శ్రీనివాసులు అడుగుజాడల్లో విద్యార్థులుకు విద్యావిధానంలో మెళుకువలు అందించినందుకు పదవ తరగతి ఫలితాల్లో అధ్యధిక స్థాయిలో మార్కులు సాధించడం జరిగిందన్నారు. అంతేకాకుండా తమ ఉపాధ్యాయులు కూడా చాలా కృషి చేశారని గుర్తు చేశారు.

## కోట టీడీపీ మండలాధ్యక్షుడు పదవికి రాజీనామా



కోట ఏప్రిల్ 23 (శ్రీ చక్ర ): కోట పట్టణానికి చెందిన మద్దాలి. సర్వోత్తమ రెడ్డి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్ష పదవికి,పార్టీ సభ్యత్వానికి బుధవారం రాజీనామా చేశారు.ఈ మేరకు మద్దాలి. సర్వోత్తమ రెడ్డి తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నాలుగు దపాలుగా 20 సంవత్సరాలు పాటు టిడిపి పార్టీకి తమ సేవలు అందించడం జరిగింది.గతంలో ప్రతి పక్షంలో కూడా టీడీపీ పార్టీకి మరెంతగానో పార్టీ బలోపేతానికి కృషి చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మద్దాలి. సర్వోత్తమ రెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీని ముందుండి నడిపానన్నారు.కష్టకాలంలో పార్టీని విడనాడకుండా పార్టీ అభ్యున్నతకు తోడ్పాటును అందించానన్నారు.రానున్న రోజుల్లో రాజకీయాలకు దూరంగా ఉండేది లేనిది అనేది త్వరలోనే తెలియజేస్తా నని తెలిపారు.

## 10వ తరగతి ఫలితాల్లో కర్నూలు జిల్లా శ్రీ చైతన్య విద్యార్థుల ప్రభంజనం :ఏ జీ ఎం సురేష్



కర్నూలు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర): 2024-25 విద్యాసంస్థలకు గాను పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో కర్నూలు జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ప్రభంజనాన్ని సృష్టించాయని ఆ విద్యాసంస్థల ఏజీఎం సురేష్ తెలిపారు. బుధవారం భాస్కర్ నగర్ శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఏజీఎం సురేష్ మాట్లాడుతూ 600 మార్కులు గాను జిల్లాలో అత్యధిక మార్కులు 797/1, 596/4, 595/1, 594/3, 593/3, 592/4, 591/10 చొప్పున విద్యార్థులు మార్కులు సాధించారు. 590 మార్కులు 31 మంది సాధించారు. 580 పైన మార్కులు 123 మంది సాధించారు. 575 పైన మార్కులు 171 మంది సాధించారు. 550 పైన మార్కులు 373 మంది సాధించారు. 500 పైన మార్కులు 692మంది సాధించారని ఆయన వివరించారు. ఇంతటి అద్భుతమైన ఫలితాలను సాధించుటకు కారణం ఉత్తమ క్రమశిక్షణతో పాటు మారుతున్న విద్యావ్యవస్థ కనుగుణంగా పాఠ్యప్రణాళికలను రూపొందించి జాతీయస్థాయి పోటీ పరీక్షలకు కూడా సులువుగా అర్థమయ్యేటట్లు పాఠాలు బోధించామని తెలిపారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను అభినందిస్తూ ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, కృషిచేసిన ప్రిన్సిపాల్, కోఆర్డినేటర్స్ కు అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బందికి ఏ జి ఎం సురేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## వేసవి సెలవుల్లో 8 నుండి 12 తరగతి విద్యార్థులకు వర్చువల్ విధానంలో వివిధ అంశాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ:జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా



కర్నూలు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర): జిల్లాలోని 8 నుండి 12 తరగతి విద్యార్థులకు వేసవి సెలవుల్లో వర్చువల్ విధానంలో వివిధ అంశాల్లో ఉచిత నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లోనైపుణ్య శిక్షణ కు సంబంధించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కర్నూలు జిల్లా లో ని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలోని విద్యార్థులకు వేసవి సెలవులలో వర్చువల్ విధానం లో 21 వ సెంచరి ఐఏఎస్ అకాడమి, హైదరాబాద్ వారి ద్వారా నైపుణ్య కోర్స్ ను ఉచితంగా అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందనికలెక్టర్ తెలిపారు..గ్రామీణ, పేద, మధ్య తరగతి పిల్లలు సైతం జాతీయ స్థాయి పోటీ పరీక్షలకుఎంపిక అయ్యేందుకు ఈ ఫౌండేషన్ కోర్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించు కోవాలని, అలాగే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సహించాలని కలెక్టర్ కోరారు. సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ వేసవి సెలవులలో పిల్లలు తమ ఇంటి వద్దే ఉండి ఆన్లైన్ లో ఈ కోర్స్ ను నేర్చుకోవచ్చని, కృష్ణప్రదీప్ 21 వ సెంచరీ ఐఏఎస్ అకాడమి, హైదరాబాద్ కు చెందిన సీనియర్ ఫాకల్టీ ఈ సబ్జెక్ట్స్ పై పూర్తి అవగాహన కల్పిస్తారని తెలిపారు.జిల్లా విద్యా శాఖాదికారి శామ్యూల్ పాల్ మాట్లాడుతూ ఈ క్లాస్ లను యూ ట్యూబ్ లో కూడా ఉంచుతామని, ప్రతిరోజు జరిగిన పాఠ్యంశాలపై హోమ్ వర్క్ కూడా ఉంటుందని,మెటీరియల్ పీడీఎఫ్ లో విద్యార్థి మొబైల్ కు పంపుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉపాధి కల్పనాధికారి సోమశేఖరరెడ్డి పాల్గొన్నారు.

## కాశ్మీర్లో ఉగ్రవాదుల నరమేధం ఆపాలి

### ఉగ్రవాద కాల్పుల్లో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలి



కర్నూలు, ఏప్రిల్ 23 (శ్రీచక్ర): ఏకధాటిపై అందరం ఖండిస్తున్నాం. ఉగ్రవాదుల దాడులు జరగకుండా రెండో సర్జికల్ స్ట్రైక్ జరగాలి. ఉగ్రవాదుల వల్ల దేశానికే కాదు ప్రపంచానికే ప్రమాదం. కాశ్మీర్ కి వెళ్ళిన పర్యాటకులపై ఉగ్రవాదులు విచక్షణ రహితంగా కాల్పులు జరిపి 26 మందిని దారుణంగా చంపారు. 20 మందికి పైగా గాయాలయ్యాయి. కాశ్మీర్ లోనే అనంతవాగు జిల్లా పహాల్గంలో కాల్పులు యావత్ దేశ ప్రజల దిగ్భ్రాంతికి గురి చేశాయని రోజా మహిళ ఐక్య సంఘం అధ్యక్షురాలు మిసాల సుమలత తెలిపారు. కర్నూల్ నగరంలోని 48 వ వార్డు రోజా వీధిలో ఉగ్రవాదుల దాడి కాల్పుల్లో మరణించిన వారికి ఆత్మ శాంతి చేకూరాలని క్యాండిల్ వెలిగించి నివాళులు అర్పించారు. రోజా మహిళ ఐక్య సంఘం అధ్యక్షురాలు మిసాల సుమలత మాట్లాడుతూ ఉగ్రవాదుల నుంచి భారతీయులను కాపాడాల్సిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివాసుల నిర్మూలనకంటే ఉగ్రవాద నిర్మూలన ముఖ్యమని, కేంద్ర హోం శాఖ మంత్రి అమిషా ఉగ్రవాద నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పుల్లారెడ్డి, రాముడు, విశ్వదిరాం, శేషమ్మ నాగమద్దమ్మా నీలకాంతమ్మ షహనాజ్ ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షల విద్యార్థుల విజయ భేరి





మంత్రాలయం, ఏప్రిల్ 24(శ్రీచక్ర) :పదవ తరగతి ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించింది. అందులో మంత్రాలయం మండల టాపర్ గా శ్రీ వైష్ణవి హైస్కూల్ విద్యార్థులు విజయ భేరి మోగించారు. శ్రీ వైష్ణవి హైస్కూల్ విద్యార్థిని వైష్ణవ సంజన,జంగం రష్మిత 600 మార్కులకు గాను 586 సాదించి మండల టాపర్ గా నిలిచారు. మాధవరం సైన్ట్ థామస్ మార్థోమ ఇంగ్లీషు మీడియం హైస్కూల్ విద్యార్థి యంపి సురేష్ మండలంలో 581 మార్కులను సాధించి రెండో ర్యాంకు సాధించాడు. అలాగే మంత్రాలయం శ్రీ వైష్ణవి హైస్కూల్ విద్యార్థులు గురుప్రసన్న, పేట మల్లికార్జున గౌడ్, కురువ జయరాముడు 580 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ఉత్తీర్ణత శాతం సాదించారు. తలారి గీతాంజలి 544,చిలకలడోణ కెజిబివి హైనస్కూల్ విద్యార్థిని జి పూజిత 533,మంత్రాలయం జెడ్పీ పాఠశాల విద్యార్థిని భానుమతి 531,విద్యానగర్ ఎస్ ఎంకె హైస్కూల్ విద్యార్థిని త్రివేణి 524,తుంగభద్ర జెడ్పీ పాఠశాలల విద్యార్థి బోయ జశ్వంత్ 523,మాధవరం జెడ్పీ పాఠశాల విద్యార్థి హర్షితారెడ్డి 523,మంత్రాలయం జెడ్పీ పాఠశాల విద్యార్థి ఎర్రగుడి సొహెల్ 478,చిలకలడోణ జెడ్పీ పాఠశాల జి మహాలక్ష్మి 475,సూగూరు జెడ్పీ పాఠశాల విద్యార్థిని కె. నవిత 459 మార్కులు సాధించి మండలంలో విజయ భేరి మోగించారు.

## అవంతికి లైన్ క్లియర్ అయినట్టేనా

విశాఖపట్టణం, ఏప్రిల్ 23,శ్రీచక్ర) కూతురు కూటమిలో చేరితే మాజీ మంత్రి అవంతికి రూట్ క్లియర్ అయినట్లేనా? అవంతి కూటమిలో చేరేందుకు ద్వారాలు తెరిచినట్లేనా? ఇన్నాళ్లు అవంతి దారెటని సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టిన వార్తలకు కూతురి ఓటుతో సమాధానం దొరికినట్లేనా? వైసీపీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి అవంతి చూపంతా ఇప్పుడు కూటమివైపేనా? అంటే అవుననే సమాధానం రాజకీయవర్గాల్లో విన్పిస్తోంది. స్టీల్ సిటీ విశాఖ నగరంలో పొలిటికల్ రూపు రేఖలు మారబోతున్నాయంట. 3రోజుల క్రితం జరిగిన జీవీఎంసీ మేయర్ అవిశ్వాస తీర్మానం ఓటింగ్ తో జిల్లా రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. విశాఖ మేయర్ పీఠాన్ని కూటమి కైవసం చేసుకోవడంతో జిల్లా పాలిటిక్స్ లో పెను మార్పులు చోటు చేసుకున్నాయి. కూటమి ఖాతాలోకి విశాఖ మేయర్ పీఠం వచ్చి చరడంతో ఇన్నాళ్లు ఒక లెక్క?ఇప్పుడొలెక్క మాదిరిగా మారిపోయాయి విశాఖ పాలిటిక్స్. అంతేకాదు?రాబోయే రోజుల్లో జిల్లా రాజకీయ ముఖచిత్రమే పూర్తిగా మారబోతుందన్న టాక్ పొలిటికల్ సర్కిల్స్ లో జోరుగా చక్కర్లు కొడుతోందటవిశాఖ మేయర్ పదవి కూటమికి దక్కడంలో మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్ కుమార్తె,.6వ జీవీఎంసీ కార్పొరేటర్ లక్ష్మి ప్రియాంక కీలకపాత్ర పోషించారు. ఆమె వేసిన ఓటుతోనే మేయర్ పీఠం కూటమి ఖాతాలోకి చేరిపోయింది. అప్పటివరకు వైసీపీలో ఉన్న ఆమె..పార్టీకి అండగా నిలబడాలని విప్ కూడా జారీ చేశారు. కానీ సీన్ కట్ చేస్తే?తీరా ఓటింగ్ వచ్చే సమయానికి ఒక్కసారిగా కూటమికి మద్దతుగా నిలిచారు.మ్యాజిక్ ఫిగర్ 74 చేరుకోవడానికి అవంతి కుమార్తె వేసిన ఓటు కూటమికి ఆక్సీజన్ మాదిరిగా మారిందని టాక్ విన్పిస్తోంది. అప్పటివరకు వైసీపీకి అండగా నిలబడాలని విప్ సైతం జారీ చేసిన లక్ష్మి ప్రియాంక.. కూటమికి సపోర్ట్ చేయడంతో అంతా అవాక్కయ్యారట. ఆ తర్వాత వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన ఆమె..ఇంకా కూటమిలో మాత్రం చేరలేదు.ఇక రేపో మాపో కూటమిలో లక్ష్మి ప్రియాంక చేరడం ఖాయమనే టాక్ జిల్లా రాజకీయాల్లో కోడై కూస్తోంది. ఒకవేళ కుమార్తె టీడీపీలో చేరితే.. ఆమె తండ్రి అవంతి శ్రీనివాస్ కూడా కుమార్తె బాటలోనే పయనించి కూటమిలో చేరతారంటూ ఓ వార్త జిల్లా రాజకీయాల్లో చక్కర్లు కొడుతోందట. కూతురి బాటలోనే తండ్రి పయనం అంటూ పొలిటికల్ సర్కిల్స్ లో జోరుగా చర్చ జరుగుతోంది.మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్..గత డిసెంబరులో వైసీపీకి రాజీనామా చేశారు. ఇపుడు ఆయన కూటమి వైపే అడుగులు వేస్తున్నారని అంతా ప్రచారం సాగుతోంది. కుమార్తె కూటమిలోకి అడుగు పెట్టడం ఖాయమని..తండ్రి అవంతి కూడా కుమార్తె బాటలోన ఎంట్రీ ఉంటుందంటూ విశాఖలో టాక్ నడుస్తోంది. అవంతి శ్రీనివాసరావు తన 15 ఏళ్ళ రాజకీయ జీవితంలో నాలుగు పార్టీలు మారారని అంతా అంటున్నారు.ఆయన ఏ పార్టీకి గాలి ఉంటే ఆ వైపుగా మారే పొద్దు తిరుగుడు పువ్వు లాంటి వారని అంతా అనుకుంటున్నారు.

## జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాలతో.. జిల్లాలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు



కర్నూలు(శ్రీచక్ర) జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాలు తనిఖీలు చేపట్టారు. జిల్లాలో ప్రజల భద్రత, రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా అంతట విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా పోలీసులు జాగ్రత్తల సూచనలు చేశారు. అదేవిధంగా గ్రామాలలో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. గొడవలకు దూరంగా ఉండాలని, పేకాట , సైబర్ మోసాలు, మహిళలపై నేరాలు, బాల్యవివాహాలు, అఅ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత పై అవగాహన చేశారు.గంజాయి , మత్తు పదార్థాల వలన కలిగే అనార్థాల గురించి ప్రజలకు వివరించారు .అదేవిధంగా ఎవరైనా పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే అలాంటి వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు సూచించారు.



## పదవ తరగతి ఫలితాలలో ప్రైవేట్ పాఠశాల విద్యార్థుల హవా...







గడివేముల(శ్రీచక్ర) . 2024-25 సంవత్సరం గత నెల మార్చి 17 నుండి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహించారు. నిర్వహించిన పరీక్షల ఫలితాలను బుధవారం నాడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విడుదల చేశారు. మండల వ్యాప్తంగా శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశా లకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు మండల టాపర్లుగా నిలిచారు. శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థిని విద్యార్థులు మొత్తం 101 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 90 మంది పాసయ్యారు. జె స్వామినాథ అనే విద్యార్థి 600కు 579 మార్కులు సాధించి మండల టాపర్గా నిలిచారు. రెండవ టా పర్ గా శ్రీ భారతి 600 గాను 577 మార్కులు సాధించారు. మూడవ టాపర్గా కే త్రివేణి 600కు 573 మార్కులు సాధించింది. 14 మంది విద్యార్థులు విద్యార్థులు 500 పైగా మార్కులుసాధించారని పాఠశాల కరస్పాండెంట్ ఎం రామేశ్వరం తెలిపారు. అధిక మార్పు సాధించి మండల టాపరుగా నిలిచిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఎం రామేశ్వరరావు, రాఘవేంద్రరావు అభినందించారు. అనంతరం మండలంలోని కస్తూరిబా బాలికల పాఠశాలనందు 40 మంది విద్యార్థినిలకు గాను 32 మంది విద్యార్థినిలు పాసయ్యారని ప్రిన్సిపల్ రూబీన తెలిపారు. ఆదర్శ పాఠశాల నందు 72 మంది గాను 59 మంది పాసయ్యారని ప్రిన్సిపల్ శైలజ తెలిపారు. గని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 71 మంది గాను 42 మంది పాసయ్యారు. కరిమద్దల జిల్లా పరిషత్ పాఠశాల నందు 23 మంది విద్యార్థులకు గాను 20 మంది పాసయ్యారు. గడిగరేవుల జిల్లా పరిషత్ పాఠశాలలో 69 మందికి గాను 52 మంది పాసయ్యారు. గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 96 మంది గాను 61 మంది పాసయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు విక్టరీ ఇమ్మానియేల్ తెలిపారు. దుర్వేసి గ్రామంలోనీహెచ్ జి ఎన్ పాఠశాల 24 గాను 23 మంది పాసయ్యారు. గడివేముల సెయింట్ పాల్స్ హు చెందిన విద్యార్థులు 22 మంది గాను 19 మంది పాసైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

## వినాయక స్వామి కుంబాభిషేక మహోత్సవంలో

### బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధా ఎమ్మెల్సీ గోవింద్ రెడ్డి

బద్వేలు,(శ్రీచక్ర) బద్వేలు టౌన్ శ్రీ వాసవి షాపింగ్ కాంప్లెక్స్ ఆవరణం నందు శ్రీశ్రీశ్రీ కార్యసిద్ధి వినాయక స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ, శిఖర కలశ ప్రతిష్ఠ కుంభాభిషేక మహోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి బద్వేలు ఎమ్మెల్యే డాక్టర్ సుధమ్మ వారితోపాటు మాజీ కూడా చైర్మన్ సింగసాని గురు మోహన్, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు సుందర్ రామిరెడ్డి, రాష్ట్ర బూత్ కమిటీ ప్రధాన కార్యదర్శి యద్దారెడ్డి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు రమేష్ బాబు, జిల్లా డిస్ట్రిక్ట్ సెక్రటరీ తోట నాగేశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, చెన్న కృష్ణారెడ్డి, ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి. సుబ్బారావు పార్టీ నాయకులు ఆలయం కమిటీ సభ్యులు, మహిళలు స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువా, పూలమాలలతో వేద పండితులు ఆశీర్వదించి ప్రత్యేక పూజలు నిర్వహించారు

## వేదావతికి నిధులు ఇచ్చి వేదవతి నిర్మాణం చేపట్టాలి..

### వేదవతి ప్రాజెక్టు సాధన సమితి డిమాండ్..




ఆలూరు(శ్రీచక్ర) పట్టణంలో వేదవతి ప్రాజెక్టు సాధన సమితి ఆధ్వర్యంలో వేదవతి కింద భూములు కోల్పోయిన రైతులకి నష్టపరిహారం ఇవ్వాలని, బడ్జెట్లో వేదావతికి నిధులు కేటాయించాలని ,యుద్ధ ప్రాతిపదికన వేదవతి ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలని, వేదావతి ద్వారా ఆలూరు ప్రాంతానికి సాగునీరు, తాగునీరు అందించాలని ఆలూరు పట్టణంలో రెవిన్యూ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ఆదినారాయణ రెడ్డి గారు అధ్యక్షత వహించగా ధర్నాను ఉద్దేశించి ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి మనీ సిపిఐ (ఎంఎల్ )న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి వెంకప్ప, రాయలసీమ జలసాధన సమితి నాయకుడు దశరథరామిరెడ్డి, రామకృష్ణారెడ్డి, తుమ్మల బీడుమాజీ సర్పంచ్ వెంకటేష్ ,ఆలూరు అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకుడు సవరప్ప పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు అఖండ, మునిస్వామి తాహిర్ వలి ఐఎఫ్టియు నాయకులు కుమారు, నారాయణ తదితరులు వేదవతి ప్రాజెక్టు నిర్మాణాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి తాగునీరు, సాగునీరు అందించాలని ధర్నాను ఉద్దేశించి మాట్లాడారు.

## కొంతలపాడు గ్రామ దేవరలో పాల్గొన్న ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు(శ్రీచక్ర) కర్నూలు రూరల్ మండలంలో ని ఆర్.కొంతలపాడు గ్రామంలో జరిగిన గ్రామ దేవరలో ఎం.పి బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. గ్రామ టిడిపి నాయకుల ఆహ్వానం మేరకు విచ్చేసిన ఆయనకు గ్రామస్థులు ఘన స్వాగతం పలికి శాలువాలు , పూలమాలలతో సన్మానించారు.. అనంతరం ఎం.పి నాగరాజు గ్రామ దేవతలైన మారెమ్మ , కర్రెమ్మ లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు... ఈ కార్యక్రమంలో ఎం.పి వెంట గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## సులువాయి గ్రామంలోని పదో తరగతిలో మెరిసిన పల్లె అణిముత్యాలు....

హోలగుంద (శ్రీచక్ర) సులువాయి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు 30 మంది రాయగా 28 మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారు. మొత్తం 28 మంది శాతం ఉత్తీర్ణతను పాఠశాల తేవడం జరిగింది.ఇందులో ఫస్ట్ వచ్చేసి వాఓ అక్షిత 537 మార్కులతో మొదటి మార్కులు రాగ ఎం సమీరా 512 మార్కులతో రెండవ స్థానం అలాగే మార్కులతో మూడవ స్థానంలో ఉన్నా ఎం ఉమాదేవి 489 మార్కులకు అలాగే జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఫస్ట్ మార్కులు వచ్చేసి విద్యార్థులు. 11 మంది నిలిచారు. సెకెండ్ క్లాస్ వచ్చేసి 4 థర్డ్ క్లాస్ 2అందరూ కూడా గ్రామీణ రైతు బిడ్డలు కావడం వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల కృషి వల్ల ఈ రోజు ఈ మంచి ఉత్తీర్ణతతో పాస్ అవ్వడం జరిగింది.ఇందులో విషయం. అదేవిధంగా మార్కులు మొదటి స్థానం విద్యార్థి మరియు వచ్చిన విద్యార్థులో అందరూ కూడా మన గ్రామానికి మన హైస్కూల్ కి వాళ్ల తల్లిదండ్రులకి టీచర్స్ కి ఇలాగే మంచి పేరు తెస్తారని రావడం కూడా చ చాలా మంచి పేరును తీసుకొస్తున్నారు అని విద్యార్థులను . పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హెచ్ఎం శాంతి మూర్తి బీరప్ప వెంకటేశా వీరేశ సిద్ధన గౌడు అభినందించారు.



## బందరుపుంత అంగన్వాడీ సెంటర్‌లో పోషణ్ పక్వాడ కార్యక్రమం



భీమవరం ఏప్రిల్23 శ్రీచక్ర పోషణ పక్వాడ ప్రోగ్రామ్ ముగింపు ఉత్సవాలలో భాగంగా భీమవరం అర్బన్ సెక్టార్ పరిధిలో బందరుపుంత అంగన్వాడీ సెంటర్‌లో హెల్తీ మీల్స్ మరియు సెల్ ఫోన్స్ నుండి పిల్లలను దూరంగా ఉంచడం, ఊబకాయం వలన పిల్లలకు అనారోగ్యం తగ్గించ డానికి తీసుకోవలసిన ఆహారం గురించి లబ్ధిదారులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కె.సరళ మరియు అంగన్వాడీ కార్యకర్త. మేరీ గ్రేస్ పాల్గొన్నారు

## కె. గొర్లమూడి అంగన్వాడి సెంటర్లో పోషణ్ పక్వాడ కార్యక్రమం



భీమవరం ఏప్రిల్ 23. శ్రీ చక్ర మహిళభివృద్ధి మరియు స్త్రీ మరియు శిశు స ంక్షే మ శాఖ ఆధ్వర్యంలో నడపబడు చున్న భీమవరం ప్రాజెక్ట పరిధిలో గల తాడేరు సెక్టార్ నందుగల కె. గొర్లమూడి అంగన్వాడీ కేంద్రములో ఫోషన్ పక్వాడా పక్షోత్సా వాల ముగిం పు కార్యక్రమాలలో భాగంగా మెరుగైన తల్లి సం రక్షణ, ఫోషకాహారం అందించడం లొ తోడ్పాడటం గురించి మీటింగ్ లొ చెప్పాడమైనది. అంతేకాకుండా 6నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు అనుబంధం ఆహరం పె ట్టాలని2సం, వరకు బిడ్డకు తల్లిపాలు పట్టాలని, మరియు అంగన్వాడీ కేంద్రాలో మలన్యూట్రిషన్ పిల్లలతల్లులకు ఏవిధంగా పౌష్టి కాహారం ఏ విధంగా పెట్టాలో చెప్పడమైనది. ఉభాకాయం వున్నపిల్లని తల్లులు ముందుగా గుర్తించడం, మరియు తల్లులు ఫోన్స్, టీవీఎసిరియల్స్ చూడటమ్ కాకుండా పిల్లల ఫోషకారం పెట్టడం లొ శ్రద్ధ వహించాలని చెప్పడ మైనది ఈ కార్యక్రమం లొ ఐసీడ్స్ సూపెర్వైసోర్ వి. కనకమహాలక్ష్మి, అంగన్వాడీ టీచరుజి. ఆశీర్వాదం, నిర్మల కుమారి, గర్భవతులు, బాలిం తలు, తల్లులు, పాల్గొన్నారు

## ప్రాచుర్యం పొందిన విస్తృతంగా మాట్లాడే భాషలలో ఆంగ్ల భాష ఒకటి




భీమవరం ఏప్రిల్ 23( శ్రీ చక్ర ) ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం పొందిన విస్తృతంగా మాట్లాడే భాషలలో ఆంగ్ల భాష ఒకటి అని యూత్ హాస్టల్స్ చైర్మన్ మాట్లపూడి సత్యనారాయణ అన్నారు. భీమవరం బార్డోలి స్కూల్లో శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆంగ్ల కవి రచయిత విలియం షేక్స్పియర్ వర్ధంతి, ఆంగ్ల భాష దినోత్సవాన్ని నిర్వహించారు. సత్యనారాయణ మాట్లాడుతూ 75 దేశాలలో ఇంగ్లీష్ అధికారిక లేదా ప్రత్యేక హోదాను కలిగి ఉందని, ప్రపంచ వ్యాప్తంగా 952 మిలియన్ల మంది ప్రజలు వారి మొదటి భాషగా 603 మిలియన్ల మంది వారి రెండవ భాషగా ఇంగ్లీషును మాట్లాడుతున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ పిల్లలకు చదవడం ప్రారంభ భాషా అభివృద్ధిపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని అధ్యయనాలు చెబుతున్నాయని, పుస్తకాలు పిల్లలకు అనేక కొత్త పదాలను పరిచయం చేస్తాయన్నారు. అనంతరం నలుగురు ఉపాధ్యాయులను కేజీఆర్ఎల్ జూనియర్ కళాశాల ప్రోపెసర్ స్వర్ణలత, ఉపాధ్యాయులు శ్రీలక్ష్మి, మహాలక్ష్మి, రామ లను సత్కరించారు.

# మత్స్యపురి గ్రామంలో పోషన్ పక్వాడ కార్యక్రమం







వీరవాసరం ఏప్రిల్ 23. శ్రీ చక్ర పోషణ పక్వాడా ముగింపు ఉత్సవాలు లో భాగంగా వీరవాసరం మండలం మత్స్యపురి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళాబీవృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ బి సుజాతా రాణి , ఐసిడిఎస్ ప్రాజెక్ట్ భీమవరం సి డి పి ఓ టీ కె వి లక్ష్మి కాంతం పర్యవేక్షకు రాలు పి బి వి ఎల్ సరోజిని మత్స్యపురి సర్పంచ్ కె శాంతి ప్రియ ఎంపీటీసీ జి ఆదిలక్ష్మి, సెక్రెటరీ కల్యాణి గారు , ఎం ఎస్ కె కె దివ్య ఆరోగ్య శాఖ తరపున బి జ్యోత్స్న జి చిన్న తల్లి అంగన్వాడీ కార్యకర్తలు ఆశా వర్కర్స్ పాల్గొన్నారు. సర్పంచ్ కారేపల్లి శాంతి ప్రియ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు అందరూ మంచి పోషకాహారము తీసుకుని ఆరోగ్యవంతమైన శిశువులు పొందాలని ఆకాంక్షించారు ప్రాజెక్ట్ డైరెక్టర్ గారు తల్లులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లి పాల విశిష్టత, అనుబంధ పోషకాహారం ఆహారంలో వైవిధ్యం మొదలగు అంశాల గురించి వివరించడం జరిగింది ..తల్లులు అందరికీ అన్ని విషయాలు గురించి ప్రతి ఒక్కరి కి ముఖా ముఖి గృహ సందర్శన ద్వారా అవగాహన కల్పించాలని అంగన్వాడీ ఆశా కార్యకర్తలను ఆదేశించారు సిడిపిఓ మాట్లాడుతూ టీవీ, సెల్ పోన్ వాడకం తగ్గించి పిల్లల ఆట పాటలు పోషణ పై శ్రద్ధ వహించాలి , పిల్లల పోషణ విషయం లో తల్లిదండ్రులు ఇద్దరు శ్రద్ధ వహించాలి అని తెలియ జేసారు . పర్యవేక్షకు రాలు పి బి వి ఎల్ సరోజిని తల్లితండ్రులు పిల్లలతో ఎక్కువ సమయం గడపాలి అని , ప్రతి రోజు వంట చేసేటప్పుడు ఈ రోజు కుటుంబం మొత్తానికి సమతులాహారం తయారు చేస్తున్నామా అనేది మహిళలు తెలుసు కోవాలి అని తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు ఎలీషా, భారతి,ఎస్తేరు రాణి, కల్యాణి , స్వరూప, కృష్ణ వేణి వివిధ పోషక విలువలు కల్గిన ఆహార పదార్థాలు ను తయారు జేసి కూరగాయలు, పండ్లు తో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన విశేషంగా ఆకట్టుకున్నది. చివరగా గర్భవతులుకు సామూహిక శ్రీమంతాలు ఏర్పాటు చేశారు . ఇదే విధంగా వీరవాసరం రాయకుదురు సెక్టార్స్ అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ ముగింపు కార్యక్రమాలు నిర్వహించటం జరిగింది.

# నర్సాపురం సబ్ డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ,

**విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించిన జిల్లా ఎస్పీ...**









భీమవరం ఏప్రిల్ 23 శ్రీ చక్ర పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్ల అధికారులతో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి , అధ్యక్షతన నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇటీవల సబ్ డివిజన్ పరిధిలో చోటుచేసుకున్న ముఖ్య నేర సంఘటనలు, వాటిపై చేపట్టిన విచారణలు, పరిష్కారాల పురోగతి తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ ప్రతి ఒక్క పోలీసు అధికారిని ఉద్దేశించి, నేరాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ముఖ్యంగా మహిళల భద్రత, మైనర్లపై జరుగుతున్న అకృత్యాల నిరోధం, డ్రగ్స్ మరియు గంజాయి వంటి మాదక ద్రవ్యాల వ్యాప్తి అడ్డుకోవడం, రౌడీషీటర్ల పై నిఘా మరియు వారి కార్యకలాపాలను అణచివేయటం, ముఖ్య ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి పనితీరును సమీక్షించడం అదేవిధంగా కేసు దర్యాప్తులలో ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని కేసులను దర్యాప్తు చేయాలని, కమ్యూనిటీ ఫ్రెండ్లీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహించడం, సోషల్ మీడియా ప్లాట్ ఫాం ద్వారా తప్పుడు ప్రచారాలు చేసే వారిని అరికట్టడం, సైబర్ క్రైమ్ నేరాలు తగ్గించడం వంటి పలు అంశాలపై పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అలాగే, పోలీసు స్టేషన్ల పనితీరుపై పరిశీలన చేపట్టి, ప్రజలతో మరింత సమీపంగా ఉండే విధంగా ప్రజాసేవా దృక్పథంతో పని చేయాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించి, న్యాయం కల్పించేందుకు పోలీసులందరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలని స్పష్టం చేశారు. అనంతరం విధి నిర్వహణలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి ఎస్పీ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) వి. భీమారావు , నర్సాపురం సబ్ డివిజన్ డీఎస్పీ డాక్టర్. శ్రీవేద , ట్రైనీ డీఎస్పీ కె.మానస , జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ వి.పుల్లారావు , డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ శ్రీ దేశంశెట్టి వెంకటేశ్వరరావు, నర్సాపురం సబ్ డివిజన్ పరిధిలోని సర్కిల్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఐ చేసిన త్యాగాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి




భీమవరం ఏప్రిల్ 23 శ్రీచక్ర స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో పని చేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఇదే సందర్భంలో ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి జనాలను చైతన్య పరచాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు అన్నారు. రైస్ మిల్ వర్కర్స్ సిపిఐ శాఖా మహాసభ బుధవారం ఇండస్ట్రియల్ ఎస్టేట్ లో పాలా త్రిమూర్తులు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలిశెట్టి మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం సిపిఐ 1925 నాటి నుంచి నేటి వరకు అలుపెరుగని ఎన్నో పోరాటాలు చేసిందన్నారు. సిపిఐ వందేళ్ల పండుగ సందర్భంగా పార్టీ చేసిన త్యాగాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, స్థానిక ప్రజలతో మమేకం కావాలని ఇదే సందర్భంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లి స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలిశెట్టి సూచించారు. ధరలను అదుపుచేయలేని, ఉద్యోగం, ఉపాధి కల్పించలేని, ప్రజా వ్యతిరేక పాలకులపై మరో స్వాతంత్ర్య పోరాటం చేయాలని ఈ దిశగా పార్టీ శ్రేణులు ప్రజలను కార్యోన్ముఖులను చేయాలని కలిశెట్టి సూచించారు. కూటమి సూపర్ సిక్స్ పథకాల అమలుపై ప్రజలను కూడగట్టుకుని స్థానిక కూటమి నాయకులపై వత్తిడి తేవాలని, అర్హతలుండీ సంక్షేమ పథకాలు అందనివారి తరపున నిలబడాలని కలిశెట్టి పేర్కొన్నారు. అనంతరం శాఖా కార్యదర్శిగా పి.యాకోబు, మరో ఐదుగురితో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. పట్టణంలో ఆస్థి పన్నులు తగ్గించాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు, సామాజిక పింఛన్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అన్ని నిత్యావర సరుకులను రేషన్ దుకాణాల్లో పంపిణీ చేయాలని శాఖా మహాసభలో తీర్మానించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెల్లబోయిన రంగారావు, పాలా త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం డిఎస్పి జై సూర్య ను ఘనంగా సన్మానించిన పల్లా ఏసుబాబు.




భీమవరం ఏప్రిల్ 23( శ్రీచక్ర )నేర పరిశోధనలో అత్యంత చాకచక్యంగా వ్యవహరించినభీమవరం డిఎస్పి ఆర్ జి జయ సూర్యకు రాష్ట్రంలోనే అత్యుత్తమంగా ఏబిసిడి అవార్డు రావడం భీమవరం నియోజకవర్గానికే గర్వకారణమని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్, భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. తారకరామా కన్స్ట్రక్షన్స్ చైర్మన్ పళ్ళ ఏసుబాబు ఆధ్వర్యంలో భీమవరం 32వ వార్డులోని ఎస్ ఎల్ వి శివశ్రీ భద్ర గౌరి ఎన్.క్లేవ్.లో డీఎస్పీ జయ సూర్యను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ రాబోయే కాలంలో మరింత సమర్థవంతంగా పనిచేసి భీమవరం నియోజకవర్గనీ శాంతిభద్రతలను కల్పించాలన్నారు. అనంతరం డీఎస్పీ జయసూర్య దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జయ సూర్య మాట్లాడుతూ జిల్లా ఎస్పీ నుండి కానిస్టేబుల్ వరకు అందరి సహకారంతో శవం పార్సిల్ కేసును చాకచక్యంగా చేదించామని అన్నారు. అధిక పరిజ్ఞానాన్ని వినియోగించి కేసును చేదించినట్లు పేర్కొన్నారు. చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించిన అధికారులు ఉన్నతాధికారుల మనల్ని కాకుండా, ప్రజల మన్ననలు కూడా పొందుతారని పళ్ళ ఏసుబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్,టూ టౌన్ సిఐలు ఎం. నాగరాజు, కాళీ చరణ్, ట్రాఫిక్ సిఐ శ్రీనివాసరావు, డాక్టర్ గొట్టుముక్కల బాలకృష్ణరాజు, డాక్టర్ గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,పొత్తూరి బాపిరాజు, డాక్టర్ మేళం రంగారావు, డాక్టర్ ఇర్రినీకి నరేష్,డాక్టర్ ఇర్రినీకి లక్ష్మి, చుండూరి నాగేశ్వరరావు, గొట్టుముక్కల భరత్ కుమార్, ఎలక్ట్రికల్ ఈఈ వెంకటేశ్వరరావు, అపార్ట్మెంట్ వాసులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భీమవరం పాత బస్టాండ్ నూతన కాంప్లెక్స్ ఏర్పాటుకు చర్యలు చేపట్టడం జరిగిందని, త్వరలో ప్రయాణికులకు అందుబాటులోకి - శాసనసభ్యులు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు.



- భీమవరం ఏప్రిల్ 23 శ్రీ చక్ర బుధవారం భీమవరం పాత బస్టాండ్ ప్రాంగణంలో శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు భీమవరం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాత బస్టాండ్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ భీమవరం అభివృద్ధికి శరవేగంగా చర్యలు చేపట్టడం జరిగిందని దీనిలో భాగంగా 1962లో ఏర్పాటుచేసిన పాత బస్టాండ్ కు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. కొత్త బస్టాండ్ నుండి ప్రారంభమయ్యే దూర ప్రాంతాల బస్సులు అన్నీ కూడా పాత బస్టాండ్ కు వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. పాత బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దాతలు సిహెచ్ రామ్ బద్రిరాజు రూ.30 లక్షలు ఖర్చు చేసే నూతన బస్టాండ్ కాంప్లెక్స్ నిర్మాణానికి ముందుకు రావడం జరిగిందని, ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేస్తున్నానన్నారు. ప్రజలు, దాతలు, అధికారులు సహాయ సహకారాలతో భీమవరం పట్నం నందు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు భీమవరం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 60 సంవత్సరాల పైబడిన పాత బస్టాండ్ ను మళ్ళీ పునర్ నిర్మించుకోవడానికి ముందుకు వచ్చిన దాతలు సిహెచ్. రామ్ భద్రరాజు అభినందనీయులన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ ను జూన్ 28 నాటికి పూర్తి చేయుటకు లక్ష్యంగా పెట్టుకుని పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత కుమారుడు ఫణి కుమార్ వర్మ, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, డిపో మేనేజర్ పి ఎన్ వి ఎం సత్యనారాయణమూర్తి, టిడిపి నాయకులు కె.నాగేశ్వరరావు, లైన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజు, ప్రముఖ సంఘ సేవకులు కంతేటి వెంకటరాజు, తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి

రక్తదానం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం
రక్తదాన శిబిరం ప్రారభంలో మంత్రి సుభాష్
రక్త దానం చేసిన కాజులూరు ఎంపిడివో రాంబాబు
49 మంది దాతలు రక్తదానం
అధిక శాతం దాతలు ఉద్యోగులే
ముందుకు రాని యువత రాజకీయ నేతలు







కాజులూరు, ఏప్రిల్ 23(శ్రీచక్ర)అన్ని దానాల్లో రక్తదానం చాలా విలువైనదని, రక్తదానం చేసి ప్రమాదాల్లో ఉన్న వారి ప్రాణాలను కాపాడదామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన కాజులూరు మండల పరిషత్ కార్యాలయంలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న వారికోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా ముందుకువచ్చి రక్తదానం చేసి ఇతరులకు మార్గదర్శకంగా నిలిచిన ఎంపీడీవో రాంబాబును, ఎంఈఓ డేవిడ్ రాజు, ఇతర రక్త దాతలను మంత్రి సుభాష్ ప్రత్యేకంగా అభినందించారు. రక్తాన్ని ఎవరు తయారు చేయలేరని, కేవలం దానం చేయడమొక్కటే మార్గమని అన్నారు. రక్తదానం పట్ల ప్రజల్లో ఉన్న అపోహలు, భయాన్ని పోగొట్టి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఒకసారి రక్తదానం చేస్తే ముగ్గురు ప్రాణాలు కాపాడవచ్చు అని అన్నారు. తరచుగా రక్తం దానం చేయడం వల్ల క్యాన్సర్ వంటి రోగాల బారిన పడే ముప్పుతప్పుతుందన్నారు. రక్తదానం చేయడం పట్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకుని ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానంతో ఆరోగ్యం మెరుగు అవడంతో పాటు, మానసిక సంతృప్తి కలుగుతుందన్నారు. మన వల్ల ఒక ప్రాణం నిలబడితే వచ్చే ఆనందం మాటల్లో వర్ణించలేమన్నారు. ముఖ్యంగా తల సేమియా వంటి వ్యాధిగ్రస్తులకు రక్తం చాలా అత్యవసరమని, వారికి తరచూ రక్తం మార్పిడి అవసరం అవుతుందన్నారు. శిభిరంలో 49 మంది దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేశారు.అయితే దాతల్లో ఎక్కువ శాతం మంది ఉద్యోగులే ఉండటం విశేషం. మండల పరిధిలో గత మూడు రోజుల నుండి ఇక్కడ రక్తదాన శిబిరం ఏర్పాటుపై భారీ స్థాయిలో ప్రచారం చేసినప్పటికీ రాజకీయంగా యువతకాని ,రాజకీయ ప్రముఖులు గాని ముందుకొచ్చి విరివిగా రక్తం ఇవ్వకపోవడం నిర్వాహకులకు కొంతమేర నిరాశే కలిగించింది .మంత్రి సుభాష్ పిలుపు మేరకైనా భారీ స్థాయిలో యువత ముందుకు వచ్చి రక్తదానం చేస్తారని ఆశించారు కాని అలా జరగలేదు. అంటే రక్తదానం చేయడంలో ప్రజల్లో ఇంకా విస్తృతస్థాయి ప్రసారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలుస్తోంది.ఈ రక్తదాన శిబిరంలో మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి రాంబాబు, ఎంఈఓ లు డేవిడ్ రాజు, జాన్, వ్యవసాయ శాఖ అధికారి అశోక్, ఏపీవో వెంకటలక్ష్మి, మండల ఇంజనీరింగ్ అధికారి, భవాని శంకర్, డాక్టర్ రామ్మోహన్ ప్రసాద్, సిబ్బంది ఎన్డీఏ కూటమి నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో జెడ్పీ విద్యార్థులు విజయభేరి

### కవల విద్యార్థుల ఇద్దరికీ 538 మార్కులే



కాజులూరు, ఏప్రిల్ 23( శ్రీచక్ర) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కాజులూరు విద్యార్థులు పదవతరగతి 2025 ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పంపన కృష్ణమూర్తి తెలిపారు. ఏం మేరకు బుధవారం రాష్ట్రవ్యాప్తంగా వెలుగొండ పది ఫలితాల్లో తమ పాఠశాల నుండి 143 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 87 శాతం ఫలితంతో 124 మంది ఉత్తీర్ణులైనారని తెలియజేశారు. 582 మార్కులతో వాసిరెడ్డి రామలక్ష్మి పాఠశాల ప్రథమ స్థానం, 568 మార్కులతో మామిడాడ శిరీష ద్వితీయ స్థానం, 557 మార్కులు తో మెరేటి శివ సాయి లక్ష్మి తృతీయ స్థానం,553 మార్కులతోపంపన శ్రీ రామ్ 4వ స్థానం సాధించారని, మొత్తం 500 మార్కులు దాటి 27 మంది సాధించారని తెలియజేశారు. పాఠశాలలో గల కవల విద్యార్థినిలు రేష్మ, రేణుకలు మార్కులు కూడా ఒకేవిధంగా 538 మార్కులు సాధించడం కొసమెరుపు. అత్యధిక మార్కులు సాధించిన వారిని, ఉత్తీర్ణులైన మొత్తం విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పెంటపాటి పద్దరాజు, మండల విద్యాశాఖాధికారులు డేవిడ్, జాన్ లు, సీనియర్ ఉపాధ్యాయులు కె.వి.వి. సత్యనారాయణ, చింతా నారాయణ మూర్తి, జి.సునీలాదేవి, స్టాఫ్ సెక్రటరీ కె. హరినాథ్, షేక్ వలీ భాషా, ఎస్.రాజ రాజేశ్వరి తదితరులు అభినందించారు.

## పది ఫలితాల్లో ప్రతిభ చాటిన వికాస్ విద్యార్థులు



రామచంద్రపురం, ఏప్రిల్ 23 (శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చదువుతున్న విద్యార్థులు బుధవారం ప్రకటించిన పది ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభను కనబరిచారు. వీరిలో అల్లు నాగచరిణి - 566, మంతిన మధురిమ శ్రీసత్యసాయి - 558, నీల కళ్యాణి కృష్ణ -522, ఉప్పలగుప్త దీపిక - 518 మార్కులు సాధించి స్కూల్ టాఫర్స్ గా నిలిచారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థులకు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులకు , ఉపాధ్యాయులకు కరస్పాండెంట్ వాసంశెట్టి వెంకటరమణ, ప్రిన్సిపాల్ ఝాన్సిలక్ష్మి , ప్రధానోపాధ్యాయులు దామోదర కృష్ణారావు, ఈసంధర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులనుపుష్పగుచ్చాలతో అభినందించారు. అలాగే విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## పది ఫలితాల్లో సత్తా చాటిన మోడరన్ విద్యార్థులు



రామచంద్రపురం, ఏప్రిల్ 23(శ్రీచక్ర)బుధవారం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో రామచంద్రపురం పట్టణంలో ఎస్ఎంటి జిఎండి మోడరన్ హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ సందర్భంగా అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ పి స్వాతి -582,ఆర్. ఎల్. సాహితి -576, ఎం ప్రసన్న -571,ఎస్. ఎల్. లాలస -569,ఎస్. ఎస్. మనోహర్ -567 ,ఎ. ఎస్.ఎస్.ప్రణతి-567,జి.ఎన్.సంయుక్త-567, మార్కులు సాధించి నట్లు, ఇలా 500 పైబడి 32 మంది సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భం గా మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి రావు మాట్లాడుతూ గ్రామీణ నేపథ్యంతో కూడిన తమ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత జి.వి. రావు, అకాడమిక్ డైరెక్టర్ ఆర్.ఉమాదేవి, ఎం చిట్టిబాబు , మోడల్ స్టాప్ అభినందించారు.

## గరుడ వాహనంపై శ్రీవారి గ్రామోత్సవం

భీమవరం ఏప్రిల్ 23 శ్రీ చక్ర శ్రీవెంకటేశ్వర స్వామి వారి 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి గరుడోత్సవం నిర్వహించారు. భీమవరం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ అధ్యక్షులు కంతేటి వెంకటరాజు పర్యవేక్షణలో శ్రీవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గరుడ వాహనంలో హౌసింగ్ బోర్డు కాలనీలో ఉత్సవంగా ఊరేగించారు. వందలాది మంది మహిళలు స్వామి వారికి హారతులు ఇచ్చారు. పారాయణ బృందం కోలాటం నృత్య ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శి కుక్కల బాల, సరిపడకల రామారావు,జానపాటి మధు, పెన్నడ శ్రీను, కడలి వెంకటేశ్వంˇరావు, అల్లు రామారావు, కడలి ఫణి కుమార్, అల్లం రమేష్, నళిని మోహన్, ఏడిద త్రిమూర్తులు, పద్మావతి మహిళా పారాయణం బృందం పాల్గొన్నారు.



## టెన్త్ ఫలితాల్లో సెయింట్ ఎన్ గ్లోరియా విద్యార్థులు ప్రతిభ. నూరు శాతం పలితాలు సాదించిన హైస్కూల్



ప్రథమ



ద్వితీయ



తృతీయ

### 77 మంది హాజరు 40 మంది విద్యాలకు 500పైబడి మార్కులు

రామచంద్రపురం, ఏప్రిల్ 23(శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో గుర్తింపుకు మారుపేరైన ఏకైక సంస్థ సెయింట్ ఏన్ గ్లోరియా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు బుధవారం ప్రకటించిన పది ఫలితాల్లో తమ సత్తా చాటి హౌరా అనిపించారు. దీంతో ఆ హైస్కూల్ పేరు మరోసారి పట్టణంలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. కాగా డి.చరణ్ 600 మార్కులు గాను 587 మార్కులు సాధించి ప్రథమ స్థానం, సిహెచ్.చంద్రవధన్ 583 మార్కులు సాధించి ద్వితీయ స్థానం, సూరంపూడి రమ్య 580 మార్కులు తెచ్చుకుని హైస్కూల్లో తృతీయ స్థానంలో నిలిచారు. మొత్తం ఈహైస్కూలు నుండి 77మంది విద్యార్థులు పరిక్షలకు హాజరు కాగా నూరు శాతం ఉత్తీర్ణుల విజయం వీరిలో 40 మంది విద్యార్థులు 500 మార్కులు పైబడే సంపాదించుకున్నారని హై స్కూల్ కరస్పాండెంట్ తాతపూడి శ్రీకాంత్ ఆంధ్రప్రభ కు తెలియజేశారు . దీంతో పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థులను ప్రదానో పాధ్యాయులు టి. శ్రీకాంత్ ఉప ప్రదానోపాధ్యాయులుటి.చంద్రకాంత్ , విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు,అభినందనలు తెలియ జేస్తారు. అలాగే తమ పిల్లలు అత్యంత ఫలితాలు సాధించిన సందర్భంగా పాఠశాల యాజమాన్యానికి విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు ఈసంధర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.


## గిరిజన వెదురు హస్తకళల తయారీ కేంద్రాన్ని సందర్శించిన మంత్రి నాదెండ్ల మనోహర్






బుట్టాయిగూడెం ఏప్రిల్ 23 (శ్రీ చక్ర) ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలంలోని పులి రామన్నగూడెం లో గిరిజనులు అడవి వెదురు బొంగుల తో తయారు చేస్తున్న వివిధ కళాకృతులను వస్తువులను మంత్రి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కళల పై ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు చేయూతగా ప్రభుత్వం నుండి 5 లక్షల రూపాయలు అందించనున్నారని అలాగే వారు తయారు చేస్తున్న వస్తువులకు బహిరంగ మార్కెట్లలో అమ్ముకునేందుకు ప్రభుత్వం తగు చర్యలు కల్పిస్తుందని అన్నారు. అనంతరం గిరిజనుల నుండి సమస్యలను తెలుసుకొని పరిష్కార మార్గం మేము స్థానిక శాసనసభ్యులు చిర్రి బాలరాజు తో కలిసి కృషి చేస్తానని హామీ ఇచ్చారు . అనంతరం గిరిజనులకు అందుబాటులో ఉండేందుకు కొత్త అంబులెన్స్ ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసరావు .జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి. జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్. కూటమి కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## ముష్కరుల దాడిలో మరణించిన వారి ఆత్మ శాంతికి కొవ్వొత్తుల ర్యాలీ.



జీలుగుమిల్లి ఏప్రిల్ 23 ( శ్రీ చక్ర) ఏలూరు జిల్లా జీలుగుమిల్లి గ్రామం జాతీయ రహదారి కూడలి వద్ద పహల్గాములో పర్యాటకులపై ఉగ్ర మూకల దాడిలో మరణించిన 27 మంది ఆత్మలకు శాంతి కలగాలని నిరసనగా బుధవారం రాత్రి బిజెపి .తెలుగుదేశం. జనసేన పార్టీ ల ఆధ్వర్యంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అధ్యక్షతన కొవ్వొత్తులతో శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గడ్డమణగు రవికుమార్. చిరు వ్యాపారస్తులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## కృంగిన కల్వర్టు పనులకు మోక్షం

### శరవేగంగా పనులు ప్రారంభం







రామచంద్రపురం, ఏప్రిల్ 23(శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణ పరిధిలో రామదుర్గసెంటర్ అపెక్స్ అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న డ్రైన్ కల్వర్టుపై భారీ వాహనాలు వెళ్ళి కుంగిపోవటంపై 25 వ వార్డు కౌన్సిలర్ అధికారులకు తెలియజేసినప్పటికీ ఫలితం లేకపోవడంతో శ్రీచక్ర దినపత్రిక బుధవారం వెలుగులోకి తీసుకురావడంతో అధికార యంత్రాంగం స్పందించింది.దీంతో కృంగిన కల్వర్టు పనులను శరవేగంగా దగ్గరుండి అదికారులు చేయించడం మొదలుపెట్టారు. ఈ మేరకు మంగళవారం మున్సిపల్ కౌన్సిలర్ సమావేశంలో ఈ అంశాన్ని 25వ వార్డు కౌన్సిలర్ లేవనెత్తడంతో సభాముఖంగా సమస్యపై అధికారులు నిలదీశారు ఈవిషయంలో అదికారులు కంగుతిన్నారు.ఈ సమస్యతో 25 - 28 వార్డుల ప్రజల సమస్యగా గుర్తించిన అధికారులు బుధవారం స్పందించి పనులను చేపట్టించారు . సుమారు 45 రోజుల పైబడి ఇక్కడ సమస్య పరిష్కారానికి నోచుకోక పోవడంతో ప్రజలు, వాహన చోదకులు,వృద్దులు నిత్యం అనేక ఇబ్బందులు పడుతూ ఉండేవారు. నేటితో ఈ సమస్యపై శ్రీచక్ర దినపత్రికలో కదనం ఎఫెక్ట్ తో అధికారులు స్పందించిన తీరుకు, సమస్య పరిష్కారానికి, ఆయా వార్డుల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం స్ఫూర్తిదాయకం

### అనారోగ్యంతో బాధపడుతున్న బాధిత కుటుంబానికి రూ 10 వేలు సహకారం అందించిన ఎమ్మెల్యే అంజిబాబు



భీమవరం ఏప్రిల్ 23 శ్రీ చక్ర ఆపదలో ఉన్నవారికి తోటివారికి సహాయం చేయడం స్ఫూర్తిదాయకమని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం తోలేరు గ్రామానికి చెందిన జన సైనికులు గన్నాబత్తుల అమ్మిరాజు అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై స్పందించిన భీమవరం జాతీయ కాపు సంఘం రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు యర్రంశెట్టి శివకృష్ణ గారి ఆధ్వర్యంలో రూ 10 వేలు సహకారాన్ని ఎమ్మెల్యే అంజిబాబు చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందించారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ అమ్మిరాజు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో జడ్డు శ్రీనివాసరావు, కొప్పినిడి భాస్కరరావు, పాపోలు ఆంజనేయులు, యర్రంశెట్టి శ్రీనివాస్ రావు, పిసిని సంతోష్ కుమార్, సర్పంచ్ యర్రంశెట్టి నాగసాయి, తిరుమల బలరామకృష్ణ, జీవిఐటి అప్పారావు, పిసిని రమణమ్మ, యర్రంశెట్టి బ్రహ్మాజీ, కొట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## పాకిస్థాన్‌తో క్రికెట్ అసలే వద్దు.. బీసీసీఐకి లేఖ రాసిన క్రికెటర్




న్యూఢిల్లీ: పెహల్గామ్ ఉగ్రదాడినేపథ్యంలో ఆర్సీబీ మాజీ క్రికెటర్ శ్రీవత్స్ గోస్వామి ఇండో-పాక్ క్రికెట్ అంశంపై స్పందించారు. ఇండియా, పాకిస్థాన్ మధ్య క్రికెట్ సంబంధాలను నిలిపివేయాలని అతను కోరాడు. ఈ నేపథ్యంలో బీసీసీఐకి లేఖ రాశారు. తన ఎక్స్ అకౌంట్‌లో ఓ లెటర్‌ను అతను పోస్టు చేశాడు. ఇక పాక్‌తో క్రికెట్ ఆడవద్దు అంటూ పేర్కొన్నాడు. పెహల్గామ్ దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులకు లష్కరే తోయిబాతో లింకున్న అనుబంధ సంస్థకు సంబంధం ఉన్న నేపథ్యంలో పాకిస్థాన్‌తో భారత క్రికెటర్లు ఆడకూడదని పేర్కొన్నాడు. పాక్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని, దీని వల్లే తాను పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడవద్దు అని కోరుతున్నట్లు చెప్పాడు. ఇటీవల పాకిస్థాన్‌లో జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొనేందుకు ఇండియా ఆ దేశానికి వెళ్లలేదు. తటస్థ వేదికపై మ్యాచ్‌లను ఇండియా ఆడింది. క్రీడలను రాజకీయాలతో ముడిపెట్టవద్దు అని, వాటికి అతీతంగా చూడాలని కొందరు అభిప్రాయాలు వ్యక్తం చేశారని, పాక్‌లో ఆడేందుకు ప్రభుత్వం కానీ బీసీసీఐ కానీ వ్యతిరేకించినప్పుడు గగ్గోలు చేశారని క్రికెటర్ శ్రీవాత్స్ గోస్వామి తెలిపారు. అమాయకులను చంపడం పాకిస్థాన్‌కు జాతీయ క్రీడగా మారిందని ఆరోపించారు. 2012-13 నుంచి పాకిస్థాన్‌తో ఇండియా ద్వైపాక్షిక క్రికెట్ నిర్వహించడంలేదు. ఇటీవల జరిగిన చాంపియన్స్ ట్రోఫీలో పాల్గొన్నా.. భారత జట్టు మాత్రం పాక్‌లో ఆడలేదు. అయితే కొన్ని రోజుల క్రితమే పెహల్గామ్ వెళ్లానని,ఆ సమయంలో కశ్మర్ లోయలో మళ్లీ శాంతి వికసించినట్లు ఆలోచనలు వచ్చాయన్నారు. కానీ అంతలోనే అక్కడ రక్తపాతం సృష్టించడం ఆందోళనకు గురి చేసిందన్నారు. ఇలాంటి ఘటనలో మనుషుల్ని మార్చేస్తాయని, ఎన్నిసార్లు సైలెంట్‌గా ఉండాలన్న ఆలోచనలు వస్తాయన్నారు. మనవాళ్లు చస్తుంటే క్రీడలా.. ఇక ముందు ఇలాంటివి వద్దు అని శ్రీవాత్స్ గోస్వామి తెలిపారు.

## పంత్‌కు ప్రమాద ఘంటికలు..!

ప్రపంచంలోనే రిచెస్ట్ లీగ్ అయిన ఐపీఎల్ లో రిషభ్ పంత్ ఖరీదైన క్రికెటర్ గా కొనసాగుతున్నాడు. ఈ సీజన్ ముందు జరిగిన మెగా వేలంలో అతడిని రూ. 27 కోట్లకు లక్నో సూపర్ జెయింట్స్ కొనగులు చేసింది. పైగా అతడికే సారథ్య బాధ్యతలు కూడా అప్పగించింది. మరి రూ.27 కోట్ల ఆటగాడు అంటే అంచనాలు కూడా అలానే ఉంటాయి. పైగా అతడు పంత్. మరి ఈ స్థాయి క్రికెటర్ ఎలాంటి ప్రదర్శన చేయాలి? దుమ్ముదులపాలి కదా. కానీ అవేమీ కనపట్లేదు, తనపై పెట్టిన ధరకు న్యాయం చేయలేక తుస్సు మనిపించాడు. ఇప్పటివరకు జరిగిన మ్యాచుల్లో ఆటగాడిగా, కెప్టెన్ గా.. రెండింటిలోనూ విఫలమయ్యాడు. ఈ సీజన్ లో లక్నో తొమ్మిది మ్యాచ్‌లు ఆడితే.. అందులో ఐదింటిలో మాత్రమే విజయం సాధించింది. నాలుగు ఓటములను అందుకుంది. ఈ మ్యాచుల్లో పంత్.. అత్యధిక స్కోరు 63. అది చెన్నై జట్టుపై చేశాడు. ఆ తర్వాత గుజరాత్ టైటాన్స్ పై 21 పరుగులు సాధించాడు. ఇది అతడి రెండో అత్యధిక స్కోరు. మిగతా ఆరు మ్యాచుల్లోనూ సింగిల్ డిజిట్ కు మాత్రమే పరిమితమయ్యాడు. అందులోనూ మూడుసార్లు సున్నాకే ఔట్ అయిపోయాడు. అలా కెప్టెన్ గా, ఆటగాడిగా నిరుత్సాహపరిచాడు. ఈ ఐపీఎల్ ప్రదర్శన, భారత జట్టులో కూడా అతడి స్థానంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. గత టీ20 వరల్డ్ కప్ విజేతగా నిలిచిన టీమిండియాలో.. మొదటి వికెట్ కీపర్‌గా పంత్ కే ఛాన్స్ దక్కింది. కానీ, అతడు 8 మ్యాచుల్లో 130 స్ట్రైక్‌రేట్‌తో 171 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆ తర్వాత టీ20ల్లో మళ్లీ అతడికి ఛాన్స్ రాలేదు.




ఛాంపియన్స్ ట్రోఫీలో పంత్ ను పక్కకుపెట్టి కేఎల్ రాహుల్ కు మొదటి ప్రాధాన్యత ఇచ్చారు. అతడు దాన్ని సద్వినియోగం చేసుకుని అదరగొట్టాడు. ఇప్పుడు ఐపీఎల్‌లోనూ అతడు సత్తా చాటుతున్నాడు. ఇక టీ20ల్లోనూ కేఎల్ రాహుల్ కు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే మాత్రం.. పంత్ జట్టుకు దూరమవ్వాల్సిందే. కాబట్టి భారత జట్టులో అతడి స్థానానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పలువురి అభిప్రాయం. కానీ, బీసీసీఐ రీసెంట్ గా ప్రకటించిన సెంట్రల్ కాంట్రాక్ట్‌ల్లో పంత్‌కు గ్రేడ్ ఎ లభించింది. అయినా కూడా ఫామ్ ఉంటేనే అవకాశాలు. లేదంటే రాహుల్ తో పాటు జితేశ్, సంజు శాంసన్ సహా ఇతర క్రికెటర్ల నుంచి గట్టి పోటీని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇకపోతే 2026 టీ20 వరల్డ్ కప్ లోనూ పంత్ ప్లేస్ ను కేఎల్ రాహుల్ రీప్లేస్ చేసే అవకాశముందని లోబో అనే జ్యోతిష్కుడు కూడా అభిప్రాయపడ్డాడు.


## రాత్రిపూట పార్టీలు.. గర్ల్‌ఫ్రెండ్స్.. అభిషేక్ శర్మ కా కహానీ!

అభిషేక్ శర్మ.. టీ20లో భారతదేశపు కొత్త స్టార్‌గా ఎదిగిన పేరు. చాలా తక్కువ సమయంలోనే భారత కొత్త పవర్ హిట్టర్‌గా పేరు పొందాడు. 2024 ఐపీఎల్‌లో మంచి ప్రదర్శన ఇవ్వడం ద్వారా అభిషేక్ శర్మ టీమిండియాలో చోటు సంపాదించాడు. ఒక సంవత్సరం లోపు తన ప్రత్యేక ముద్ర వేయడంలో విజయం సాధించాడు. ఇటీవలే అభిషేక్ శర్మ తొలిసారిగా బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్టులో చోటు కూడా కైవసం చేసుకున్నాడు. అభిషేక్ విజయం వెనుక భారత మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ ఉన్నాడు. తుఫాను ఇన్నింగ్స్ ఆడిన ప్రతిసారీ అభిషేక్ శర్మ యువరాజ్ సింగ్ కు క్రెడిట్ ఇచ్చాడు. ఇంతలో యువరాజ్ సింగ్ తండ్రి యోగరాజ్ సింగ్ అభిషేక్ శర్మ జీవితాన్ని రూపొందించడంతో తన కొడుకు కీలక పాత్ర పోషించాడని వెల్లడించారు. నిజానికి అభిషేక్ శర్మను గొప్ప క్రీడాకారుడిగా తీర్చిదిద్దడంలో తన కుమారుడు యువరాజ్ సింగ్ సహకారం ముఖ్యమని యోగరాజ్ సింగ్ అభివర్ణించారు. యోగరాజ్ సింగ్ మాట్లాడుతూ.."అభిషేక్ శర్మ ప్రదర్శన గురించి పంజాబ్ క్రికెట్ అసోసియేషన్, కోచ్‌తో మాట్లాడినప్పుడు అతను బౌలింగ్ ఎలా చేయాలో తెలిసిన బౌలర్ అని వారు చెప్పారు. యువీ అభిషేక్ బ్యాటింగ్ రికార్డును చూడు అని అన్నాడు. కాబట్టి మేము అభిషేక్ రికార్డులను చూశాము. అభిషేక్ అప్పటికే 24 సెంచరీలు చేశాడు. అభిషేక్ 24 సెంచరీలు చేసినా ఎందుకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని యువీ అడిగాడు. ఇది ఆరు లేదా ఏడేళ్ల క్రితం జరిగిన విషయం." అని యోగరాజ్ సింగ్ చెప్పాడు. యోగరాజ్ సింగ్ ఇంకా మాట్లాడుతూ.."యువీ నాకు రికార్డును పంపి.. నాన్న.. ఈ ఆటగాడిని చూడు అని చెప్పారు. అసలు సమస్య ఏంటంటే.. కొంతమంది ఆటగాడి కెరీర్ ను నిర్మించడం కంటే అసూయతో అతడిని తొలగించాలని కోరుకుంటారు. " అని చెప్పుకొచ్చారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ.. అభిషేక్ శర్మ తండ్రి తనను మార్చడానికి చాలా ప్రయత్నించాడని, కానీ యువరాజ్ సింగ్ తన జీవితాన్ని చక్కదిద్దాడని యోగరాజ్ సింగ్ అన్నారు. అభిషేక్ అర్ధరాత్రి పార్టీలను, తన గర్ల్ ఫ్రెండ్స్‌ను కలవకుండా యువరాజ్ సింగ్ ఆపాడని చెప్పారు. యోగరాజ్ సింగ్ మాట్లాడుతూ.."రాత్రిపూట పార్టీలు.. గర్ల్ ఫ్రెండ్స్.. యువరాజ్ అతడని ఇవన్నీ చేయకుండా నిషేధించాడు. అభిషేక్ తండ్రి అతడిని భరించలేకపోయాడు కానీ యువీ అతడిని మార్చేశాడు. యువీ అతడిని ఎక్కడ ఉన్నావు.. అని అరుస్తూ ఉండేవాడు. అభిషేక్ ను రాత్రి 9 గంటలైంది.. నేరుగా పడుకో.. నేను ఏమి చెబుతున్నానో నీకు అర్థమైంది, నేను రావాలా? అని అడుగుతూ యువీ అరవడం నేను స్వయంగా చూశానని యోగరాజ్ పేర్కొన్నారు. యువీకి భయబడి అభిషేక్ త్వరగా తన ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి తన గదిలో పడుకునే వాడు. యువీ తన తండ్రిని ఉదయం 5 గంటలకు నిద్ర లేపమని చెప్పేవాడని యోగరాజ్ సింగ్ చెప్పుకొచ్చారు. యువరాజ్ సింగ్ శుభ్‌మన్ గిల్‌ను కూడా అలాగే జాగ్రత్తగా చూసుకున్నాడని యోగరాజ్ సింగ్ తెలిపారు. శుభ్‌మన్ గిల్, అభిషేక్ శర్మ ఇద్దరూ 2018లో అండర్-19 ప్రపంచ కప్ లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించారు. శుభ్‌మన్ గిల్ విషయంలో కూడా అదే జరిగిందని యోగరాజ్ చెప్పారు. కానీ ఒక వజ్రం మరో వజ్రం చేతుల్లోకి వెళ్లినప్పుడే అతను కోహినూర్ అవుతాడని.. అభిషేక్ శర్మ విషయంలో కూడా అదే జరిగిందన్నాడు. ఆ వజ్రం తప్పుడు చేతుల్లో పడి ఉంటే.. అది ముక్కలుగా విరిగిపోయి ఉండేదన్నాడు. ఇలా భారత్ లో చాలా మంది వజ్రాల్లాంటి ఆటగాళ్లు విరిగిపోయారని చెప్పారు.





## పెహల్గామ్ ఉగ్రదాడిని ఖండించిన భారత క్రికెటర్లు.. విరాట్ కోహ్లీ ఇన్‌స్టా స్టోరీ వైరల్






న్యూఢిల్లీ: పెహల్గామ్ ఘటనను ఖండిస్తూ క్రికెటర్ విరాట్ కోహ్లీ తన ఇన్‌స్టాలో ఓ పోస్టు చేశాడు. బాధిత కుటుంబసభ్యులకు ఆయన సంతాపం తెలిపారు. ఈ ఘాతుకానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరాడు. పెహల్గామ్ దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు. భారత క్రికెటర్లు కేఎల్ రాహుల్, శుభమన్ గిల్ కూడా స్పందించారు. పెహల్గామ్ దాడి గురించి వింటే గుండె తరుక్కుపోతోందని, బాధిత కుటుంబాల పట్ల సానుభూతి ప్రకటిస్తున్నామని, ఈ దేశంలో ఇలాంటి హింసకు చోటు లేదు అని శుభమన్ గిల్ తన పోస్టులో పేర్కొన్నాడు. కశ్మీర్ ఉగ్రదాడిని ఖండిస్తున్నానని, బాధిత కుటుంబాలు తేరుకోవాలని ఆశిస్తున్నట్లు రాహుల్ తెలిపాడు. స్పృహ లేని హింసకు అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, బాధిత కుటుంబ సభ్యుల తరపున ప్రార్థిస్తున్నట్లు అనిల్ కుంబ్లే తెలిపారు. పెహల్గామ్ ఉగ్ర దాడిని ఖండించిన బీసీసీఐ ఇవాళ కీలక నిర్ణయం తీసుకున్నది. ఐపీఎల్‌లో భాగంగా ఇవాళ ముంబై ఇండియన్స్‌తో హైదరాబాద్ జట్టు తలపడనున్నది. ఈ మ్యాచ్ ఉప్పల్ స్టేడియంలో జరగనున్నది. అయితే ఈ మ్యాచ్‌ను చీర్‌లీడర్స్ లేకుండా నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. మ్యాచ్ జరుగుతున్న సమయంలో బాణాసంచా కూడా పేల్చవద్దు అని నిర్ణయించారు. ఇక ఆటగాళ్లు, అంపైర్లు తమ చేతులకు బ్లాక్ కలర్ ఆర్మ్ బ్యాండ్స్ ధరించనున్నారు. మ్యాచ్ ప్రారంభం కావడానికి ముందు ఓ నిమిషం పాటు మౌనం పాటించనున్నారు. మాజీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కూడా దాడిని ఖండించాడు.

## రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్ ఫిక్సింగ్ - నోరు విప్పిన బీసీసీఐ!



ఐపీఎల్‌లో ఫిక్సింగ్ ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. హైదరాబాద్‌కి చెందిన ఓ వ్యాపార వేత్త.. మ్యాచ్ ఫిక్సింగ్ కు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నాడని బీసీసీఐ హెచ్చరించిన కొద్ది రోజుల్లోనే, సొంత జట్టుపై రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ కన్వీనర్ జయదీప్ బిహానీ ఫిక్సింగ్ ఆరోపణలు చేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ ఆరోపణలపై తాజాగా బీసీసీఐ స్పందించింది. ఐపీఎల్ 2025లో రాజస్థాన్ రాయల్స్ కు బ్యాడ్ టైమ్ నడుస్తోంది. ఇప్పటి వరకు 8 మ్యాచులు ఆడగా.. కేవలం రెండు మ్యాచుల్లో మాత్రమే గెలిచింది. పైగా చేతివరకు వచ్చిన విజయాలను కూడా చేజార్చుకుంటోంది. రీసెంట్ గా ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్ జట్లపై తక్కువ పరుగుల తేడాతో ఓడింది ఆర్ఆర్. ఆఖరి ఓవర్లో కనీస పరుగులు చేయలేక పరాజయం పొందింది. దీంతో రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ కమిటీ కన్వీనియర్ జయదీప్ బిహానీ షాకింగ్ కామెంట్స్ చేశారు. రాజస్థాన్ రాయల్స్ జట్టుపై ఫిక్సింగ్ ఆరోపణలు చేశాడు. చిన్నపిల్లలు కూడా దీన్ని ఫిక్సింగ్ మ్యాచ్ అంటారని వ్యాఖ్యానించాడు. దీనిపై ఉన్నత స్థాయి విచరణ జరపాలంటూ డిమాండ్ చేశాడు. అయితే ఈ ఫిక్సింగ్ ఆరోపణలపై బీసీసీఐ తాజాగా స్పందించింది. ఐపీఎల్‌పై తమ నిఘా ఎప్పుడూ ఉంటుందని, రాజస్థాన్ క్రికెట్ చేసిన ఆరోపణలలో ఎలాంటి నిజం లేదంటూ బీసీసీఐ వర్గాలు స్పష్టత ఇచ్చాయి."రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ లో త్వరలోనే ఎన్నికల జరగబోతున్నాయి. దీని చుట్టూ ఎంతో డ్రామా జరుగుతోంది. ప్రతిఒక్కరికీ అటెన్షన్ కావాలి. ఇప్పటికే బీసీసీఐ అవినీతి నిరోధక విభాగం 24 గంటల పాటూ ఐపీఎల్‌పై కన్నేసి ఉంచింది. రాజస్థాన్ క్రికెట్ అసోసియేషన్ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు." అని బీసీసీఐకి చెందిన ఓ అధికారి తెలిపారు. కాగా, ఈ ఐపీఎల్ సీజన్ లో రాజస్థాన్ రాయల్స్ ఆరంభం నుంచే మెరుగైన ప్రదర్శన చేయలేకపోతుంది. దీంతో రాజస్థాన్ మ్యాచ్‌లను వీక్షించే ప్రేక్షకులు తగ్గిపోయారు. సాధారణంగా రాజస్థాన్ మ్యాచ్‌లకు 1800 టికెట్ల కన్నా ఎక్కువగా అమ్ముడుపోయేవి. కానీ ఇప్పుడు వెయ్యి నుంచి 1200 వరకే టికెట్లు అమ్ముడుపోతున్నాయని తెలిసింది.

## చరిత్ర సృష్టించిన డేవిడ్ వార్నర్

ఆస్ట్రేలియా మాజీ దిగ్గజం డేవిడ్ వార్నర్ చరిత్ర సృష్టించాడు. విరాట్ కోహ్లీ క్రిస్ గేల్, కీరన్ పొలార్డ్ వంటి దిగ్గజాల జాబితాలో డేవిడ్ వార్నర్ చేరాడు. పాకిస్థాన్‌లో జరుగుతున్న పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో డేవిడ్ వార్నర్ అంతా గొప్పగా ఏమీ ప్రారంభించలేదు. కానీ సోమవారం డేవిడ్ వార్నర్ పెషావర్ జల్మీపై అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. ప్రస్తుతం పాకిస్తాన్‌లో జరుగుతున్న పాకిస్తాన్ సూపర్ లీగ్ లో డేవిడ్ వార్నర్ కరాచీ కింగ్స్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. పెషావర్ జల్మీతో జరిగిన తక్కువ స్కోరు మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ తన జట్టును విజయపథంలో నడిపించాడు. సోమవారం నేషనల్ స్టేడియంలో కష్టతరమైన పిచ్‌పై పవర్ ప్లేలో కరాచీ కింగ్స్ మూడు వికెట్లు త్వరగా కోల్పోయిన తర్వాత డేవిడ్ వార్నర్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. డేవిడ్ వార్నర్ 47 బంతుల్లో 8 ఫోర్లతో 60 పరుగులు చేశాడు. 148 పరుగుల లక్ష్యాన్ని కరాచీ కింగ్స్ మూడు బంతులు, రెండు వికెట్లు మిగిలి ఉండగానే ఛేదించింది. తన ఇన్నింగ్స్‌లో డేవిడ్ వార్నర్ టీ20 క్రికెట్‌లో 13 వేల పరుగులు పూర్తి చేసిన ఘనతను కూడా సాధించాడు. చరిత్రలో అలా చేసిన ఆరో బ్యాటర్‌గా డేవిడ్ వార్నర్ నిలిచాడు. డేవిడ్ వార్నర్ తన 403వ ఇన్నింగ్స్‌లో ఈ ఘనతను సాధించాడు. క్రిస్ గేల్(381 ఇన్నింగ్స్), విరాట్ కోహ్లీ(386 ఇన్నింగ్స్) తర్వాత ఈ మైలురాయిని చేరుకున్న మూడో అత్యంత వేగవంతమైన బ్యాటర్ గా డేవిడ్ వార్నర్ నిలిచాడు.




# వేసవిలో దొరికే పుచ్చకాయలు...తింటే ఊహించని ఆరోగ్య ప్రయోజనాలు



వేసవిలో ప్రతి ఒక్కరూ బాగా ఇష్టపడేది పుచ్చకాయలు. సీజనల్ ఫ్రూట్ అయిన పుచ్చకాయలలో మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలతో నిండి ఉంటాయి. అలాగే పుచ్చకాయలో నీరు కూడా అధికంగా ఉంటుంది. వేసవిలో మన శరీరానికి కావలసిన చల్లదనాన్ని ఇస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు మరియు నీరు అధికంగా ఉ ండడంతో రక్తపోటును తగ్గించడానికి దోహదపడుతుంది .అలాగే చర్మకాంతిని మెరుగుపరుస్తుంది. పుచ్చకాయలతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు పుచ్చకాయలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండడంతో జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, వేసవికాలంలో ఎక్కువ మందికి మలబద్దక సమస్య ఏర్పడుతుంది.ఈ సమస్యతో బాధపడేవారికి పుచ్చకాయ తినడం వలన మలబద్దక సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది.ఎండలో బయటకు వెళ్లే వారు తొందరగా డీ హైడ్రేషన్ కు గురి అవుతూ వుంటారు. అలాంటివారికి వడ దెబ్బ తగలకుండా ఉండేందుకు పుచ్చకాయ సహాయం చేస్తుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది వేసవిలో ఎక్కువగా గుండె సంబంధిత జబ్బుల బారిన పడుతుంటారు. అలా పడకుండా వుండటానికి పుచ్చకాయ మంచి ఔషధంగా పనిచేస్తుంది పుచ్చకాయలో మెగ్నీషియం తోపాటు భాస్వరం ఉంటుంది. ఇది గుండె పని తీరుని మెరుగుపరుస్తుంది. గుండెకు సంబంధించిన నాళాలు పనిచేయడానికి దోహదపడే పోషకాలు పుచ్చకాయ తినడం వలన శరీరానికి అందుతాయి. పుచ్చకాయలు అలసట నుండి రిలీఫ్ ఇస్తాయి. పుచ్చకాయ తినడం వలన ఈ లాభాలు కూడా కరోనా సంక్షోభం నుండి ప్రతిఒక్కరు రోగ నిరోధకశక్తిని బలోపేతం చేసుకోవడానికి అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తూనే ఉ ంటున్నారు. వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నపుడు మన శరీరం జబ్బుల బారిన పడుతుంది. మన బాడీకి కావలసిన రోగ నిరోధక శక్తి పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తుంది. పుచ్చకాయ తినడం వలన చర్మ సౌందర్యం ఉపయోగపడుతుంది. వేసవిలో వీచే గాలులకు చర్మం పొడిబారుతుంది. చర్మ సంబంధిత వ్యాధులు సోకే ప్రమాదం రాకుండా పుచ్చకాయ నియంత్రిస్తుంది. పుచ్చకాయలతో మూత్రపిండాల ఆరోగ్యం అధిక బరువుతో ఇబ్బంది పడే వారికి పుచ్చకాయ చాలా మేలు చేస్తుంది. పుచ్చకాయలో నీరు శాతం ఎక్కువగా ఉండటం వలన ఇది తింటే కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువ తీసుకుంటారు. ఫలితంగా బరువు తగ్గటానికి ఇది దోహదం చేస్తుంది. పుచ్చకాయ మూత్ర పిండాల ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. పుచ్చకాయలు డయాబెటిస్ బాధితులకు మంచిది. అయితే మితంగానే తినాలి.

# బొడ్డులో నూనె వేసుకుంటే జరిగే అద్భుతాలు అన్నీ ఇన్నీ కావు!

మానవ శరీరంలోని ఏడు ప్రధాన బిందువులలో ఒకటిగా పేర్కొనబడినది నాభి. దీనినే వాడుక భాషలో బొడ్డు అని కూడా అంటారు. ఆయుర్వేద వైద్యంలో బొడ్డు ద్వారా చికిత్స కు ప్రాధాన్యత ఇస్తారు. మరి బొడ్డులో నూనె వేయటం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. అన్నింటికి మూల కేంద్రము నాభి. శరీరంలో ఎక్కడ నొప్పి కలిగిన పూర్వ కాలంలో ఆయుర్వేద వైద్యులు నాభి వద్ద నూనె రాసేవారు. బొడ్డులో నూనె వేస్తే ఫలితాలిలా బొడ్డులో నూనె వేయటం, బొడ్డు చుట్టూ నూనె రాసుకోవటం వలన జీర్ణక్రియ మెరుగుపడుతుంది. బొడ్డులో నూనె వేయటం కారణంగా గ్యాస్, అజీర్ణం, మలబద్ధక సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. బొడ్డులో నూనె వేసుకుంటే చర్మం మెరిసిపోతుంది. రోగ నిరోధక శక్తిని బలోపేతం అవితుంది. బొడ్డులో నూనె రాసుకుంటే సంతానం లేక బాధ పడేవారికి ప్రయోజనం కలుగుతుంది. ఎక్కడ నొప్పి ఉన్నా బొడ్డు దగ్గర నూనె బొడ్డు చుట్టూ నూనె రాస్తే మెడ నొప్పికి ఉపశమనం కలుగుతుంది. పూర్వ కాలంలో నాయనమ్మలు,అమ్మమ్మలు ఈ చిట్కాలను బాగా పాటించేవారు. కడుపులో మంట అనిపించిన లేదా కడుపు ఉబ్బరంగా ఉన్నాకూడా బొడ్డు చుట్టూ నూనె రాసేవారు. అలా బొడ్డు చుట్టూ నూనె రాయడం వలన ఎంతోకొంత నొప్పి నుండి ఉపశమనం కలిగేదని చెప్తారు. ఈ నూనెలు బెస్ట్ ఇక బొడ్డులో నూనె వేసుకోవాలనుకునేవారు, బొడ్డు చుట్టూ నూనె రాసుకోవాలి అని భావించేవారు ఆవనూనె, కొబ్బరి నూనె, ఆలివ్ ఆయిల వంటి వాటిని వినియోగిస్తే మంచిది. ఆవ నూనెను బొడ్డు చుట్టూ రాసుకోవడం వలన మీ చర్మం కాంతివంతంగా ఉంచుతుంది. చర్మం పొడిబారకుండా చర్మం పై మచ్చలు ఏర్పడకుండా ఆవనూనె నియంత్రిస్తుంది. స్నానం చేసిన తరువాత రెండు చుక్కలు బొడ్డు చుట్టూ అప్లై చూసుకున్నట్లయితే కళ్ళలో మంటలు తగ్గుతాయి. బొడ్డులో నూనెతో బోలెడు లాభాలు క్రమం తప్పకుండా కొన్ని రోజుల పాటు ఒక నాలుగు చుక్కల కొబ్బరి నూనెను బొడ్డులో వేసుకొని బొడ్డు చుట్టూ అప్లై చేయడం వలన పెదాలు కాంతివంతంగా మెరుస్తాయి.పెదాలపై పగుళ్ళు రాకుండా మృదువుగా ఉంటాయి. బొడ్డులో నూనె వేయటం కారణంగా వేడి తగ్గుతుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. కీళ్ళ నొప్పులు, వాపుల నుండి ఉపశమనం లభిస్తుంది. జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది. శరీరంలో టాక్సిన్స్ ను తొలగిస్తుంది.



# ఊపిరితిత్తులకు డేంజర్ బెల్స్.. పాప్ కార్న్ లంగ్ వ్యాధితో ప్రాణాలకే ముప్పు.. ఇది ఎలా వస్తుందో తెలుసా?

పాప్ కార్న్... ఈ పేరు వినగానే నోరూరించే వెన్న సువాసన, సినిమా థియేటర్ జ్ఞాపకాలు గుర్తొస్తాయి కదూ! కానీ, ఈ పాప్ కార్న్ పేరుతో ముడిపడి ఉన్న ఒక తీవ్రమైన ఊపిరితిత్తుల వ్యాధి ఉందని మీకు తెలుసా? దాని పేరే "పాప్ కార్న్ లంగ్" వైద్య పరిభాషలో దీనిని "బ్రాంకియోలైటిస్ ఆబ్లిటెరాన్స్" అంటారు. ఇది ఊపిరితిత్తులలోని అతి చిన్న గాలి నాళాలను (బ్రోన్కియోల్స్) దెబ్బతీసే ఒక అరుదైన, తీవ్రమైన పరిస్థితి వ్యాధి. పాప్ కార్న్ లంగ్ ఎందుకు వస్తుంది? ఈ వ్యాధికి "పాప్ కార్న్ లంగ్" అని పేరు రావడానికి ఒక కారణం ఉంది. గతంలో, మైక్రోవేవ్ పాప్ కార్న్ తయారీ కర్మాగారాల్లో పనిచేసే కార్మికులలో ఈ వ్యాధిని ఎక్కువగా గుర్తించారు. పాప్ కార్న్‌కు వెన్న వంటి సువాసనను జోడించడానికి ఉపయోగించే "డైయాసిటైల్" అనే రసాయనాన్ని పీల్చడం వల్ల వారిలో ఈ సమస్య తలెత్తింది. ఆరోగ్య ప్రయోజనాలు ఫుల్లు!'' అయితే, కేవలం డైయాసిటైల్ మాత్రమే కాదు, ఇతర రసాయనాలను పీల్చడం వల్ల కూడా ఈ వ్యాధి రావచ్చు. వీటిలో కొన్ని పారిశ్రామిక రసాయనాలైన అమ్మోనియా, క్లోరిన్, సల్ఫర్ డయాక్సైడ్ వాటిని పీల్చడం వల్ల కూడా ఊపిరితిత్తుల వ్యాధి వచ్చే అవకాశం ఉంది. కొన్ని రకాల ఫ్లేవర్లలో వాడే రసాయనాలు. ఇవి ముఖ్యంగా ఇ-సిగరెట్లు/వేపింగ్ ద్రవాలలో వాడతారు. కొన్ని వైరల్ ఇన్ఫెక్షన్ల ( అడెనోవైరస్, రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ - తర్వాత వచ్చే సమస్యలు కూడా ఈ పాప్ కార్న్ లంగ్ వ్యాధికి దారితీయవచ్చు. ఊపిరితిత్తులు లేదా మూలుగ





మార్పిడి తర్వాత శరీరం కొత్త అవయవాన్ని తిరస్కరించడం ద్వారా కూడా ఈ వ్యాధి సంభవించే అవకాశం ఉ ంది. ఎవరికి ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉంది? ఫ్లేవర్లు, ఆహార పదార్థాల తయారీ పరిశ్రమలలో పనిచేసేవారు . ముఖ్యంగా డైయాసిటైల్ వంటి రసాయనాలకు గురయ్యేవారు. పారిశ్రామిక రసాయనాలకు ఎక్కువగా గురయ్యే కార్మికులు . కొన్ని రకాల ఇ-సిగరెట్లు/వేప్‌లను అధికంగా వాడేవారు . వీటిలో డైయాసిటైల్ లేదా ఇతర హానికర రసాయనాలు ఉండే అవకాశం ఉంది. తీవ్రమైన శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల నుండి కోలుకున్న కొందరు వ్యక్తులు. అవయవ మార్పిడి చేయించుకున్న రోగులు వంటి వారిలో ఈ పాప్ కార్న్ లంగ్ సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. లక్షణాలు , సంకేతాలు: పాప్ కార్న్ లంగ్ లక్షణాలు నెమ్మదిగా, వారాలు లేదా నెలల వ్యవధిలో బయటపడవచ్చు. అవి తరచుగా ఇతర శ్వాసకోశ సమస్యలైన ఆస్తమా లేదా బ్రోన్కైటిస్‌ను పోలి ఉంటాయి, కానీ చికిత్సకు సరిగా స్పందించవు. ముఖ్యంగా పొడి దగ్గు , ఆయాసం, గురక లేదా పిల్లికూతలు , తీవ్రమైన అలసట, నీరసం, జ్వరం లేకపోయినా ఈ లక్షణాలు కొనసాగడం వంటి లక్షణాలు కన్పిస్తాయి. ఈ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం.' వ్యాధి నిర్ధారణ చికిత్స: వ్యాధి నిర్ధారణ కొంచెం క్లిష్టమైనది. వైద్యులు రోగి యొక్క వృత్తి, రసాయనాలకు గురైన చరిత్ర, లక్షణాలను పరిశీలిస్తారు. ఊపిరితిత్తుల పనితీరు పరీక్షలు (స్పిరోమెట్రీ), హై-రిజల్యూషన్ అు స్కాన్, కొన్నిసార్లు ఊపిరితిత్తుల బయాప్సీ (చిన్న కణజాల నమూనాను తీసి పరీక్షించడం) అవసరం కావచ్చు. పాప్ కార్న్ లంగ్ అనేది ఊపిరితిత్తులకు శాశ్వత నష్టం కలిగిస్తుంది, దీనికి పూర్తి నివారణ లేదు. చికిత్స ప్రధానంగా లక్షణాలను నియంత్రించడం, వ్యాధి ముదరకుండా చూడటంపై దృష్టి పెడుతుంది. ముఖ్యంగా హానికరం కారకాలకు దూరంగా ఉండాలి. ఇది అత్యంత ముఖ్యమైన దశ. వ్యాధికి కారణమైన రసాయనాలు లేదా వాతావరణానికి దూరంగా ఉండాలి. కార్టికోస్టెరాయిడ్స్ వంటి మందులు వాపును తగ్గించడంలో సహాయపడవచ్చు. ఇన్ఫెక్షన్లు ఉంటే యాంటీబయాటిక్స్ వాడతారు. ఆక్సిజన్ థెరపీ చేయాలి. ఆయాసం ఎక్కువగా ఉంటే ఆక్సిజన్ అవసరం కావచ్చు. అయితే చాలా తీవ్రమైన సందర్భాలలో, ఊపిరితిత్తుల మార్పిడి ఒక్కటే మార్గం కావచ్చు. నివారణ: ప్రధానంగా పని చేసే ప్రదేశాల్లో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. రసాయనాలకు గురికాకుండా సరైన వెంటిలేషన్, రక్షణ పరికరాలు (మాస్కులు) వాడాలి. హానికరం కానీ ప్రత్యామ్నాయ రసాయనాలను వాడే ప్రయత్నం చేయాలి. ధూమపానం, వేపింగ్ మానేయడం చాలా ముఖ్యం. ముఖ్యంగా ఫ్లేవర్లు కలిపిన వేప్ ద్రవాల వాడకం ప్రమాదకరం కావచ్చు. రసాయనాలకు గురయ్యే పనులు చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ' పాప్ కార్న్ లంగ్ అనేది అరుదైనప్పటికీ, తీవ్రమైన, జీవితాన్ని ప్రభావితం చేసే వ్యాధి. దీనికి కారణమయ్యే రసాయనాలకు, ముఖ్యంగా డైయాసిటైల్‌కు దూరంగా ఉండటం ద్వారా దీనిని నివారించవచ్చు. పని ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు పాటించడం, వేపింగ్ వంటి అలవాట్లకు దూరంగా ఉండటం ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలకం. అనుమానిత లక్షణాలు కనిపిస్తే అశ్రద్ధ చేయకుండా వైద్య సలహా పొందడం అత్యవసరం.

# డయాబెటిస్ పేషెంట్స్ వేసవిలో ఈ పండ్లు తింటే మంచిది!!

డయాబెటిస్ పేషెంట్లు మన సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్నారు. అనారోగ్యకరమైన జీవనశైలి, ఆహారపు అలవాట్లు, విపరీతమైన పని ఒత్తిడి కారణంగా చాలామంది డయాబెటిస్ బారిన పడుతున్నారు. ఇక డయాబెటిస్ బారిన పడినవారు ఆహారం విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతే మరిన్ని అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. డయాబెటిస్ బాధితులకు ఈ పండ్లతో మేలు డయాబెటిస్ పేషంట్స్ పండ్లు తినడం మంచిదే కానీ అన్ని రకాల పండ్లను తినకూడదు. ఒకవేళ పండ్లను తిన్నా కూడా పరిమిత మోతాదులోనే తినాలి. ఇక వేసవి కాలంలో కొన్ని రకాల పండ్లు తినడం డయాబెటిస్ బాధితులకు మేలు చేస్తుంది. మరి ఆ పండ్లు ఏమిటో ప్రస్తుతం తెలుసుకుందాం. జామ పండు డయాబెటిస్ పేషంట్స్ జామపండు ఎక్కువగా తినడం మంచిది. జామ పండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. అంతేకాదు దీనిలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. జామ పండు రక్తంలోని చక్కెరను నియంత్రించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. పుచ్చకాయ వేసవి కాలంలో మన శరీరం డీహైడ్రేట్ అవుతుంది. శరీరంలో నీటి శాతాన్ని పెంచుకోవడం కోసం పుచ్చకాయ మంచి ఆహారంగా చెప్పవచ్చు. పుచ్చకాయలో నీటి శాతం ఎక్కువగా ఉండడంతో పాటు పోషకాలు ఎక్కువగా ఉంటాయి. దీనిలో క్యాలరీలు తక్కువగా ఉంటాయి. అయినా పుచ్చకాయను పరిమిత మోతాదులోనే డయాబెటిస్ పేషెంట్స్ తినాలి. యాపిల్ పండు యాపిల్ పండులో కూడా ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది మనకు ఎక్కువ ఆకలి




కాకుండా నిరోధిస్తుంది. చక్కెర శోషణ ను తగ్గిస్తుంది. మన ఇన్సులిన్ ఆక్టివిటీ ని మెరుగుపరుస్తుంది. కనుక యాపిల్ పండును ఆహారంలో భాగంగా చేసుకుంటే మంచిది. ఇది మనకు ఎంతో మేలు చేస్తుంది. బొప్పాయి పండు బొప్పాయి పండులో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించే గొప్ప గుణాలు ఉ న్నాయి. బొప్పాయి పండులో కూడా ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండటం వల్ల, ఇది మన ఆకలిని నియంత్రి బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించి బొప్పాయి డయాబెటిస్ ను కంట్రోల్లో ఉ ంచుతుంది. ముఖ్యంగా ఈ పండ్లను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల ఈ వేసవికాలంలో డయాబెటిస్ ను కంట్రోల్ చేసుకోవచ్చు.

# ఆయుర్వేదంలో శిలాజిత్ అంటే ఏమిటి? ఎందుకు ఉపయోగిస్తారు?


2 ఆయుర్వేదంలో శిలాజిత్‌ను ఒక ముఖ్యమైన ఔషధంగా పరిగణిస్తారు. ఇది హిమాలయ పర్వతాల వంటి ఎత్తైన ప్రాంతాల్లోని శిలల నుండి ఊరే జిగురు లాంటి పదార్థం. వందల ఏళ్లపాటు మొక్కలు కుళ్ళిపోయి, శిలల ఒత్తిడికి గురికావడం వల్ల ఇది ఏర్పడుతుంది. శిలాజిత్‌ను సంస్కృతంలో "శిలాజితు" లేదా "శిలాజతు" అంటారు. దీని అర్థం "పర్వతాలను జయించేది, బలహీనతను నాశనం చేసేది" అని. శిలాజిత్‌ను ఎందుకు ఉపయోగిస్తారు? ఆయుర్వేదం ప్రకారం శిలాజిత్ అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. శరీర కణాలను దెబ్బతినకుండా కాపాడటంతోపాటు యవ్వనంగా ఉంచడంలో సహాయపడుతుంది. శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక వ్యవస్థను బలపరుస్తుంది. నాడీ వ్యవస్థను బలపరిచి మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. ఎముకల సాంద్రతను పెంచడానికి సహాయపడుతుంది, వాటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. పురుషులలో టెస్టోస్టెరోన్ స్థాయిని పెంచడానికి, స్పెర్మ్ నాణ్యతను మెరుగుపరచడానికి సహాయపడుతుంది. స్త్రీలలో పునరుత్పత్తి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. శరీరంలో ఇనుము స్థాయిని పెంచుతుంది. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడుతుంది. మూత్రపిండాలలో రాళ్లు ఏర్పడకుండా నిరోధించడంలో



తోడ్పడుతుంది. శరీరంలో వాపు, నొప్పిని తగ్గించి ఆరోగ్యంగా ఉంచుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించి గుండె పనితీరును మెరుగుపరుస్తుంది. ఉత్తర భారతదేశం, నేపాల్ ప్రజలు శిలాజిత్‌ను ఎక్కువగా ఉపయోగిస్తారు. పిల్లలకు దీన్ని పాలతో కలిపి ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో ఇస్తారు. షెర్పా ప్రజలు తమ ఆహారంలో శిలాజిత్‌ను ఒక భాగంగా చేసుకున్నారు. దీనివల్ల వారు చాలా బలంగా, ఎక్కువ కాలం ఆరోగ్యంగా జీవిస్తారని నమ్ముతారు. శిలాజిత్‌లో ఫుల్విక్ యాసిడ్, హ్యూమిక్ యాసిడ్, అనేక ఖనిజాలు (కాల్షియం, మెగ్నీషియం, ఇనుము, జింక్ వంటివి) మరియు ట్రేస్ ఎలిమెంట్స్ ఉంటాయి. ఫుల్విక్ యాసిడ్ ముఖ్యంగా పోషకాలను శరీరంలోని లోతైన కణజాలాలకు చేరవేయడంలో, శక్తి ఉత్పత్తిని పెంచడంలో సహాయపడుతుంది.




# డైనోసర్‌తో ఫైట్.. అతిగా లేదూ?



రాజమౌళి సినిమాల్లో యాక్షన్ ఘట్టాలు ఎంత గొప్పగా ఉంటాయో కొత్తగా చెప్పాల్సిన పని లేదు. కెరీర్ ఆరంభంలో చేసిన మిడ్ రేంజ్ సినిమాల నుంచి.. బాహుబలి, ఆర్ఆర్ఆర్ లాంటి భారీ చిత్రాల వరకు యాక్షన్ సీక్వెన్సులను డిజైన్ చేయడంలో జక్కన్న ప్రత్యేక శ్రద్ధ పెడతాడు. 'ఆర్ఆర్ఆర్'లో ఆ సీక్వెన్సులు చూసి అంతర్జాతీయ ప్రేక్షకులు కూడా ఫిదా అయిపోయారు. జేమ్స్ కామెరూన్ లెజెండరీ డైరెక్టర్లను కూడా అందులోని సన్నివేశాలు అబ్బురపరిచాయి. దీంతో ఆయన తర్వాతి చిత్రం కోసం ప్రపంచమంతా అమితాసక్తితో ఉంది. మహేష్ బాబు హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలోనూ అద్భుత యాక్షన్ ఘట్టాలు ఉంటాయని.. హాలీవుడ్ సినిమాలకు ఏమాత్రం తీసిపోని స్థాయిలో వాటిని తీర్చిదిద్దబోతున్నారని చిత్ర వర్గాలు చెబుతాయి. ఈ క్రమంలోనే మహేష్-రాజమౌళి సినిమాలోని ఒక యాక్షన్ ఘట్టం గురించి క్రేజీ రూమర్ ప్రచారంలోకి వచ్చింది. ఇందులో డైనోసర్‌గా మహేష్ బాబు ఫైట్ చేస్తాడన్నది ఆ రూమర్ సారాంశం. ఈ కథ ఆఫ్రికా అడవుల నేపథ్యంలో నడుస్తుందని.. హాలీవుడ్లో వచ్చిన అడ్వెంచరస్ సినిమాలను తలపిస్తుందని చిత్ర వర్గాలు ఇప్పటికే సంకేతాలు ఇచ్చాయి. ఈ నేపథ్యంలోనే డైనోసర్ ఫైట్ పెట్టారని అంటున్నారు. కానీ మహేష్.. డైనోసర్‌తో ఫైట్ చేయడం వినడానికి క్రేజీగా అనిపించినా, ఇది మరీ అతిగా ఉంటుందేమో అన్న చర్చ కూడా జరుగుతోంది. 'ఆర్ఆర్ఆర్'లో తారక్-పులి మధ్య ఫైట్ కొంచెం అతిశయంగా కనిపించింది. సహజంగా అనిపించలేదు. అలాంటిది జక్కన్న ఈసారి మహేష్‌కు, డైనోసర్‌కు మధ్య ఫైట్ పెట్టి ఎంత కన్విన్సింగ్‌గా తీస్తాడు అన్నది ప్రశ్నార్థకం. అసలు నిజంగా ఈ సీక్వెన్స్ సినిమాలో ఉందా.. ఊరికే సోషల్ మీడియా జనాలు ప్రచారం కూడా దీన్ని క్రియేట్ చేశారా అనే సందేహాలు కూడా కలుగుతున్నాయి. నిజంగా ఈ సీక్వెన్స్ ఉన్నట్లయితే.. త్వరలో రాజమౌళి అండ్ కో పెట్టబోయే ప్రెస్ మీట్లో క్లారిటీ వచ్చే అవకాశముంది.

# పహల్గాం దాడితో ఆ బాలీవుడ్ మూవీ బ్యాన్


మంగళవారం జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద దాడిలో 28 పైగా అమాయకులైన టూరిస్టులు చనిపోవడం యావత్ భారతదేశంలో సెగలు రేపుతోంది. ఈ విషయంపై ప్రతీ భారతీయుడూ ఎంతో ఆగ్రహంగా ఉన్నారు. పర్యాటక ప్రాంతమైన పహల్గామ్ ను చూడాలని ఎందరో ఆ ప్రాంతాన్ని సందర్శిస్తూ ఉంటారనే విషయం తెలిసిందే. పర్యాటకులు అక్కడి ప్రకృతి అందాలను ఆస్వాదిస్తుండగా ఉగ్రవాదులు దాడి చేసి వాళ్లను మతం అడిగి మరీ ప్రాణాలు తీసిన విధానం అందరిలో ఆగ్రహ జ్వాలలు రేకెత్తిస్తున్నాయి. ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్తాన్ హస్తం ఉందనే వాదనలు దేశ వ్యాప్తంగా వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్ కు సంబంధించిన చాలా విషయాలపై ఇప్పుడు డిస్కషన్స్ జరుగుతున్నాయి. అయితే ఈ ఎఫెక్ట్ ఇప్పుడో పాకిస్తాన్ సినిమాపై పడుతుంది. ఆ సినిమానే అబిర్ గులాల్. మే 9న ఈ సినిమా రిలీజ్ కాబోతుంది. ఈ దుర్ఘటనకు రియాక్ట్ అవుతూ అందరూ అబిర్ గులాల్ సినిమాను బ్యాన్ చేయాలంటూ పెద్ద



ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. దానికి కారణం ఇందులో పాకిస్తానీ నటుడైన ఫవర్ ఖాన్ నటిస్తుండమే. ఫవర్ ఖాన్ హీరోగా, వాణి కపూర్ హీరోయిన్ గా అబిర్ గులాల్ తెరకెక్కింది. ఆర్తి ఎస్ బాగ్డి డైరెక్టర్ గా తెరకెక్కిన ఈ సినిమాను రిలీజ్ కాకుండా బ్యాన్ చేయాలని, పాకిస్తానీ నటుడున్న సినిమాను చూడబోమని అందరూ నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ కూడా వచ్చింది. అయితే ఫవర్ ఖాన్ కు ఇదేమీ ఇక్కడ మొదటి సినిమా కాదు. 2014లోనే ఆయన ఖూబ్సూరత్ తో బాలీవుడ్ లోకి ఎంటరయ్యాడు. ఆపై 2016లో కపూర్ అండ్ సన్స్, ఏ దిల్ హై ముష్కిల్ లో కనిపించాడు. ఆ తర్వాత నుంచి పాకిస్తాన్ లోనే ఉంటూ పలు సినిమాల్లో నటించి ఇప్పుడు అబీర్ గులాల్ సినిమాతో బాలీవుడ్లోకి రీ ఎంట్రీ ఇస్తున్నాడు. రొమాంటిక్ లవ్ ఎంటర్టైనర్ గా రూపొందిన ఈ సినిమాను అసలు రిలీజ్ చేయొద్దంటూ, బ్యాన్ చేయమని కోరుతూ నెటిజన్లు ఈ విషయాన్ని హ్యాష్‌ట్యాగులతో ట్రెండ్ చేస్తున్నారు. మరి ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ దీనిపై ఎలా స్పందిస్తుందో చూడాలి. బాలీవుడ్ రిపోర్ట్స్ ప్రకారం అబీర్ గులాల్ ను వాయిదా వేస్తున్నారని తెలుస్తోంది. ఈ ఎటాక్స్ పై పాకిస్తానీ నటుడు ఫవర్ ఖాన్ రెస్పాండ్ అవకపోతే ఆయనపై, ఆయన సినిమాపై మరింత వ్యతిరేకత రావడం మాత్రం గ్యారెంటీ.

# ప్రమోషన్స్ లో మనోడే టాప్.. స్ట్రాటజీ అలా ఉంది మరి!


ఏ సినిమా రిలీజ్ అవుతున్నా ప్రమోషన్స్ కంపల్సరీ. అందులో హీరోలు కచ్చితంగా సందడి చేయాల్సిందే. అప్పుడే మూవీపై హైప్ క్రియేట్ అవుతుంది. అందుకే ఇప్పుడు టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని, కోలీవుడ్ ప్రముఖ నటుడు సూర్య తమ అప్ కమింగ్ చిత్రాల ప్రమోషన్లతో బిజీగా ఉన్నారు. రెండు సినిమాలపై కూడా ఆడియన్స్ లో హోప్స్ ఉన్నాయి. చేయనుండగా, రెట్రోతో సూర్య థియేటర్లలోకి రానున్నారు. ఇప్పటికే అన్ని పనులు పూర్తి చేసుకున్న ఆ రెండు సినిమాలు.. మే 1వ తేదీన విడుదల అవ్వనున్నాయి. అయితే ప్రమోషన్స్ విషయంలో చూసుకుంటే సూర్య కన్నా నాని తన డామినేషన్ చూపిస్తున్నారు. ఓ రేంజ్ లో సందడి చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం హైదరాబాద్ లో వరుస ఇంటర్వ్యూలు ఇచ్చిన నాని.. ఇప్పుడు బీ టౌన్ లో ఉన్నారు. అక్కడ ఇంటర్వ్యూస్ ఇస్తున్న టైమ్ లోనే.. ఇక్కడ కూడా వీడియోస్ బయటకు వస్తున్నాయి. దీంతో ఎక్కడ చూసినా నానినే కనిపిస్తున్నారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు.. నాని ఇంటర్వ్యూల గ్లింప్సే కనిపిస్తున్నాయి. దీంతో ప్రమోషన్స్ విషయంలో నాని ఓ స్ట్రాటజీ ఫాలో అయినట్లు క్లియర్ గా తెలుస్తోంది. అది వర్కౌట్ అయిందని చెప్పాలి. మరికొద్ది రోజుల్లో జరగనున్న ప్రీ రిలీజ్ ఈవెంట్ ను స్పెషల్ అండ్ గ్రాండ్ ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. మొత్తానికి ట్రైలర్ తో పాజిటివ్ బజ్ క్రియేట్ అవ్వగా.. ఇప్పుడు ప్రమోషన్స్ తో మంచి హైప్ నెలకొంది. అయితే తెలుగులో రెట్రో కన్నా హిట్-3పైనే ఎక్కువ బజ్ ఉంది. ఎందుకంటే సూర్య గత మూవీ కంగువా డిజాస్టర్ గా మారింది. ఆ తర్వాత మేకర్స్ రిలీజ్ ట్రైలర్.. అనుకున్నంతలా తెలుగు ఆడియన్స్ ను మెప్పించలేకపోయింది. కథలో కొత్తదనం లేదని అనేక మంది కామెంట్స్ పెట్టారు. అలా అని సినిమాపై ఇప్పుడు మనం జడ్జిమెంట్ ఇవ్వలేం. కోలీవుడ్ లో ఓకే కానీ.. టాలీవుడ్ లో మాత్రం హైప్ అంతగా లేదని తెలుస్తోంది. అయితే కార్తీక్ సుబ్బరాజ్ మ్యాజిక్ క్రియేట్ చేస్తే సినిమా హిట్ అయ్యే అవకాశం ఉంది.





# కల్కి 2 : అప్పుడు 3-4.. ఇప్పుడు 7-8

ప్రభాస్ ప్రధాన పాత్రలో నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొంది ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కల్కి 2898 ఏడీ' బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. భారీ కలెక్షన్స్‌ను దక్కించుకోవడం మాత్రమే కాకుండా సినిమాకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. ఫ్యూచర్ ఎలా ఉండబోతుంది అనే విషయాన్ని దర్శకుడు చూపించిన తీరు హాలీవుడ్ సినిమాల శైలిలో ఉందంటూ ప్రశంసలు దక్కాయి. కథను మధ్యలో ముగించిన దర్శకుడు సెకండ్ పార్ట్ కోసం ఎక్కువ కథను ఉంచాడని టాక్. ఇప్పటికే సెకండ్ పార్ట్‌కి సంబంధించి కొంత మేరకు షూటింగ్ పూర్తి అయింది. మిగిలిన షూటింగ్ ఎప్పుడు ప్రారంభం అయ్యేది క్లారిటీ రావాల్సి ఉంది. ఆ మధ్య ఒక సినిమా ఈ వెంట్‌లో నిర్వాత స్వప్న దత్, ప్రియాంక దత్‌లు మాట్లాడుతూ కల్కి 2898 ఏడీ సినిమా సెకండ్ పార్ట్‌కి సంబంధించిన షూటింగ్ 2025లో జరిగే అవకాశం ఉందని అన్నారు. కానీ ప్రస్తుత పరిస్థితులను చూస్తూ ఉంటే ఈ ఏడాదిలో సినిమా షూటింగ్ జరిగే అవకాశాలు కనిపించడం లేదు. ప్రస్తుతం ప్రభాస్ కమిట్ అయిన సినిమాలు చూస్తూ ఉంటే కల్కి సినిమా కోసం ఇప్పట్లో డేట్లు ఇచ్చే అవకాశాలు లేవేమో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా దర్శకుడు నాగ్ అశ్విన్ ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో కల్కి 2 సినిమా గురించి ప్రశ్నించిన సమయంలో తనదైన శైలిలో ఫన్నీ వే లో సమాధానం ఇచ్చి, ప్రభాస్ అభిమానులు మరిన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే అని చెప్పకనే చెప్పాడు. ? నాగ్ అశ్విన్ మాట్లాడుతూ... ఇంతకు ముందు మనం కలిసినప్పుడు కల్కి 2898 ఏడీ మూడు-నాలుగు గ్రహాలు కలిసిన సమయంలో విడుదల అవుతుందని చెప్పాను. ఇప్పుడు ఏడు-ఎనిమిది గ్రహాలు కలిసిన తర్వాత సీక్వెల్ విడుదల ఉండే అవకాశం ఉందని అన్నాడు. నాగ్ అశ్విన్ వ్యాఖ్యలు చూస్తూ ఉంటే సీక్వెల్ విడుదల తేదీ విషయంలో ఆయనకు కూడా స్పష్టత లేదని తెలిసిపోయింది. కథ ఇతర విషయాలు అన్నీ పార్ట్ 2 కోసం సిద్ధంగా ఉన్నాయి. అయినా ఎందుకు ఆలస్యం అంటూ కొందరు ప్రశ్నిస్తున్నారు. సీక్వెల్ కోసం వెయిట్ చేయించి బజ్ క్రియేట్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారా అనే అనుమానాలు కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు.¯ ప్రభాస్‌తో పాటు ఈ సినిమాలో అమితాబచ్చన్, కమల్ హాసన్, శోభన, దీపికా పదుకునే, దిశా పటానీ ఇంకా పలువురు ప్రముఖ నటీనటులు కనిపించారు. దీపికా పదుకునే ను మొదటి పార్ట్‌లో గర్భవతిగా చూపించారు. సెకండ్ పార్ట్‌లో ఆమె కల్కికి జన్మనివ్వడం, ఆ బిడ్డ చుట్టూ కథ తిరగడం మనం చూడబోతున్నామని ప్రచారం జరుగుతోంది. ఇప్పటి వరకు మేకర్స్ నుంచి కథ విషయమై ఎలాంటి లీక్ లేదు. కానీ మహాభారతంను మరింత ఎక్కువగా చూపించబోతున్నారని, పలువురు స్టార్స్ మళ్లీ సెకండ్ పార్ట్‌లోనూ గెస్ట్ అప్పియరెన్స్ ఇవ్వబోతున్నారని పుకార్లు షికార్లు చేస్తున్నాయి. మొత్తానికి సీక్వెల్ ఎప్పుడు వచ్చిన తెలుగు ప్రేక్షకుల్లోనే కాకుండా అన్ని భాషల ప్రేక్షకుల్లోనూ అంచనాలు భారీగా ఉండే అవకాశాలు ఉన్నాయి.



Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal**, **RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**